# Word Bible College

## & Theological Research Institute

(Word Ministries Trust)

Material for
B.D (Bachelor of Divinity)
First Year

***Subjet-3 : Book of Revelation***

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | ప్రకటన గ్రంథము పరిచయము | 2 |
| 2. | ఎఫెసు సంఘము | 6 |
| 3. | స్ముర్న సంఘము | 9 |
| 4. | పెర్గమ సంఘము | 12 |
| 5. | తుయతైర సంఘము | 16 |
| 6, | సార్దీస్ సంఘము | 21 |
| 7. | ఫిలదెల్ఫియా సంఘము | 23 |
| 8. | లవోదెకయ సంఘము | 28 |
| 9. | నాలుగు జీవుల సారాంశము | 32 |
| 10. | ప్రకటన గ్రంథములో 14వ అధ్యాయంలో స్త్రీ సాంగత్యము ఎరుగనివారు ఎవరు? | 36 |

# ప్రకటన గ్రంథము

By Rev.Dr.K.Noah, Director, Word Bible College

ప్రకటన అను పేరు.గ్రీకు పదమైన అపోకలిప్స్ అనే పదమునుండి వచ్చింది.అపోకలిప్టొ అనే మూలపదము నుండి జనించినది. అపో అనగా దూరపరచుట లేక తీసివేయుట. కలుప్టొ అనగా తెర. పూర్తి అర్థము తెరతీయుట, ప్రత్యక్షపరచుట అని దీని అర్థము.ప్రకటన గ్రంథము పేరు పాత తర్జుమాలోప్రత్యక్షీకరణము అని పేరు ఉండేది.
క్రీస్తు ప్రత్యక్షత హెబ్రీ 9:26 ప్రకారము జరిగిపోయినది. హెబ్రీ 9:24 లో జరుగుచున్న ప్రత్యక్షత ఉన్నది. హెబ్రీ 9:28లో జరుగవలసిన ప్రత్యక్షత ఉన్నది. అందువలన ప్రత్యక్షీకరణము అని గతంలో పేరు పెట్టారు. ప్రకటన పేరు కూడా తగినదే ఎందుకంటే క్రీస్తు రెండవ రాకడ ప్రకటించబడడం దేవుని ఏర్పాటు అయి ఉన్నది.

ఎవరు వ్రాశారు.

పరిశుద్ధాత్మ దేవుడే వ్రాయించాడు. రచయిత మాత్రము యోహాను. ఈ యోహాను ఎవరో తెలియాలి. ఎందుకంటే క్రొత్త నిబంధనలో ఐదుగురు యోహాను అను పేరుగల వారు ఉన్నారు.

**1. పేతురు యోహానులను విమర్శించిన వారిలో ఒకడైన యోహాను. అపో.కా. 4:6.**

**2. పేతురు తండ్రియైన యోహాను. యోహాను 1:2. 21:15 నుండి 17వరకు మత్తయి 16:17**

**3. బాప్తీస్మమిచ్చు యోహాను. మార్కు 6:16.**

**4. మార్కు అను పేరు గల యోహాను. అపో.కా 12:12నుండి25 వరకు. ఇతడు మార్కు సువార్తన రచించాడు.**

**5. అపోస్తలులలో ఒకడైన యోహాను. ఇతడే ప్రకటన గ్రంథమును వ్రాశాడు.**

**ఈ యోహాను వివరములు**

యాకోబు తమ్ముడు. మత్తయి. 27:5., మార్కు 15:40.

శిష్యులందరిలో ప్రభువు ప్రత్యే ఆధిక్యతనిచ్చిన ముగ్గురిలో ప్రత్యేకమైన వాడు. యోహాను 13:20, 21:24 అందరూ యేసుని విడిచి పోగా సిలువ దగ్గర నిలువబడిన వాడు. యోహాను. 19:25నుండి 27 వరకు . ప్రభువు తన తల్లిని ఇతనికి అప్పగించాడు. అపోస్తలులు అందరిలో ఎక్కువకాలము జీవించినవాడు. ఆసియాలోని ఏడు సంఘములను చూచి ఆ సంఘములకు సహకారిగా ఉన్నవాడని చరిత్ర చెపుతుంది. ఇతడు యోహాను సువార్త, మూడు పత్రికలు, ప్రకటన వ్రాశాడు. యోహాను సువార్త వ్రాసిన యోహానే ప్రకటన వ్రాశాడు అనడానికి ఋజువులు ఉన్నాయి. యోహాను 17:7లోగల నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికి ఇచ్చితిని అను భావము ప్రకటన 1:1లో ఉన్నది. యోహాను 21:24లో ఈ సంగతులను గూర్చి సాక్షమిచ్చుచు ఇవి వ్రాసిన శిష్యుడు ఇతడే అనియూ, ప్రకటన 22:8లో యోహాను అను నేను ఈ సంగతులు వినినవాడను, చూచిన వాడను అని ఉన్నది

.ఎవరికి వ్రాశాడు.ప్రకటన 1:4లో ఆసియాలోని ఏడు సంఘములకు అని ఉన్నది. కానీ అది సంపూర్ణతను చూచించు సంఖ్య.ప్రకటన 1:1 ప్రకారము ఆయన దాసులైన వారికందరికీ వ్రాయబడినది. ప్రకటన 2:7, 17, 29: ప్రకటన 3:6వ,13వ,22వ,లలో ఆత్మ సంఘములతో చెప్పుచున్నమాట చెవిగలవాడు వినును గాక అని ఉన్నది.కనుల దేవుని సంఘములకు ఆత్మీయచెవులు అనగా దేవుని వాక్యమును విని ఆచరించు వారికందరికీ వ్రాయబడినది.

ఎలా వ్రాశాడు. ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి యోహానుకు చూపగా అతడు కన్నులారాచూచి చెవులారా విని ఆత్మవశములో ఉండి వ్రాశాడు. ప్రకటన 1:1,4:1. 5:1., 1:10., 6:1., 10:4., 4:2.,17:3., 21:10 గమనించండి.

**ఎప్పుడు వ్రాశాడు.**

క్రీ.శ. 78లో నీరో చక్రవర్తి కాలములో వ్రాయబడినది అని కొందరి అభిప్రాయము. కానీ డొమీషియస్ చక్రవర్తి కాలములో వ్రాయబడినదని ఎక్కువ మంది సంఘ పితరులు చెప్పుచున్నారు. క్రీ.శ. 18 నుండి96 లో డొమీషియస్ చక్రవర్తి తనను పూజింపని క్రైస్తవులను భయంకరంగా హింసించాడు. ఆ హింసలకాలములో క్రీ.శ 96 లో ప్రకటన గ్రంథము వ్రాయబడెనని అనేకమంది పండితులు వ్రాశారు. క్రీ.శ 95లో డొమీషియస్ చక్రవర్తి కాలములో యోహాను రోమా నగరమునక కొనిపోబడి సలసల మరుగుచున్న నూనె కాగులో వేయబడినను ఎలాంటి ప్రమాదము కలుగలేదు. తర్వాత పత్మాసు ద్వీపములోనికి శిక్షగా వెళ్లగొట్టబడ్డాడు. ఈ ద్వీపము ఏజియన్ సముద్రములో ఎఫెసుకు ఆగ్నేయముగా 40 మైళ్ళ దూరములో ఉన్నది. ఇది 10 మైళ్ల పొడవు, 6మైళ్ల వెడల్పు గల పర్వత ద్వీపము. శ్రీలంక ద్వీపము ఎలాగో అలా ఇది కూడా కొంచెం చిన్న ద్వీపము.

ప్రభువు దినమునందు యోహాను ఆత్మవశుడై ఏకాంతముగా నున్న సమయమున ఈ ప్రత్యక్షతను పొందాడు. కనుక యోహాను పత్మాసు ద్వీపమునుండి ప్రకటన గ్రంథమును వ్రాశాడు

యెహెజ్కేలు గ్రంథమునకు ప్రకటన గ్రంథమునకు పోలికలు.

| యెహెజ్కేలు గ్రంథము | ప్రకటన గ్రంథము |
|---|---|
| 1.నాలుగు జీవులు. 1 అధ్యాయము. | 1.నాలుగు జీవులు. 4:1నుండి 8 |
| 2. ధనుస్సు. 1:28. | 2. ధనుస్సు. 4:3 |
| 3. దేవాలయపు కొలతలు. 41:4 | 3. దేవాలయపు కొలతలు. 11:1,2 |
| 4.గ్రంథమును తినుట. 2:9,10., 3:1. | 4. గ్రంథమును తినుట. 10:8,9 |
| 5 గోగు మాగోగు యుద్ధము. 38,39 | 5. 20 |
| 6.జీవజలముల నది. 47 :1-12 | 6. జీవజలముల నది. 22:1 |
| 7.ఇశ్రాయేలీయల తీర్పు. 1-24 అధ్యా. | ........................ |
| 8.అన్యజనాంగముల తీర్పు. 25-32 అధ్యా. తీర్పు. 3:10,16 అధ్యాయాలు | 8. లోకము మీదకు రానైయున్న |
| 9,యెహోవా యుండు పట్టణము. 48,35అధ్యా | 9,పరిశుద్ధ పట్టణము. 21:10 |
| 10.సాతాను యెక్క పాపము. 28:12-19. | 10.సాతాను శిక్ష. 20:10. |
| 11.నెలనెలకు కాయు వృక్షములు. 47:12. వృక్షములు. 22:2. | 11.నెలనెలకు కాయు జీవ |

**దానియేలు. గ్రంథమునకు ప్రకటన గ్రంథమునకు పోలికలు.**

| దానియేలు. గ్రంథము | ప్రకటన గ్రంథము |
|---|---|
| 1.ప్రవచన గ్రంథము | 1.ప్రవచన గ్రంథము |
| 2.పాతనిబంధనలో 27వపుస్తకము | 2క్రొత్తనిబంధనలో 27వ పుస్తకము |
| 3.పదిదినములు పరీక్షింపబడుట 1 అధ్యా. | 3.పదిదినములు శ్రమ 2:10 |
| 4.నాలుగు రాజ్యములు. 2,7 అధ్యా. | 4.నాలుగు రాజ్యములు. 13:1,2 |
| 5.దేవుని రాజ్యము. 2:44 | 5 క్రీస్తు రాజ్యము. 11:15 |
| 6.ప్రతిమకు మ్రొక్కని వారిని అగ్నిలో వేయుట | 6.ప్రతిమకు మ్రొక్కని వారిని శిరశ్ఛేదము చేయుట. 13:14,15 |
| 7.ప్రతిమకు మ్రొక్కని యూదులు. 3:17,18 14:12 | 7.ప్రతిమకు మ్రొక్కని యూదులు. |
| 8.ఏడు కాలములు. 4 అధ్యాయము. | 8.ఏడేండ్ల శ్రమలు. 4:19 |

| | |
|---|---|
| 9. బబులోను నాశనము. 5 అధ్యాయము. | 9.బబులోనుకూలిపోవుట. 18అధ్యా. |
| 10.దానియేలునుహింసించుటకుపూను 12 దేవుడు కాపాడుట 6 అధ్యా. | 10. సర్పము ఇశ్రాయేలీయులను హించించుట దేవుడుకాపాడుట |
| 11.నాలుగు మృగములు. 7 అధ్యాయము. | 11.ఒకే మృగము లో 4 పోలికలు. 13:1,2 |
| 12.క్రూర ముఖము గలవాడు. 8:23 | 12.క్రూర మృగము. 13:19 |
| 13.డెబ్బయి వారములు. 9:24,25. | 13.డెబ్బయి వారములు. 4:18 |
| 14.క్రీస్తు ప్రత్యక్షత. 10:5నుండి 9 | 14.క్రీస్తు ప్రత్యక్షత. 1:9 -20 |
| 15.దేవుని ఎరిగినవారు గొప్ప . కార్యములు చేసిరి.. | 15. దేవుని సాక్షులు గొప్ప కార్యములు చేయుట 11:32. |
| 16.పునరుత్థానములు. 12:1,211:3-13 | 16.పునరుత్థానములు. 20:5,6 |
| 17.గ్రంథము ముద్రింపబడుట. 12:4 | 17.గ్రంథము విప్పబడుట. 5:1నుండి 5, 22:10 |
| 18.దానియేలు గ్రంధమునకు తాళపుచెవి. | 18.ప్రకటన గ్రంధమునకు తాళపుచెవి. |

**ప్రకటన 2:17 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక, జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాయినిత్తును. ఆరాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును; పొందిన వానికే గాని అదిమరి యెవనికిని తెలియదు.**

అనేకమంది క్రైస్తవ బోధకులు పైవచనాన్ని తప్పుగా అర్థం చేసుకొని తప్పుగానే బోధిస్తున్నారు. సొంతగా ఏదో చెప్తూ ఇది ఆత్మ వలన బయలుపరచబడింది అని అమాయకులైన క్రైస్తవులను మోసం చేస్తున్నారు. బైబిలుకి బైబులే సమాధానాలు చెప్పాలి గాని ఎంతగొప్ప వ్యక్తి చెప్పి నా మనుష్యులు చెప్పే సమాధానాలను అంగీకారయోగ్యము కాదు. తెల్లరాయి అనగానే మెడకు తగిలించుకొనే ఒక విజిటింగ్ కార్డు లాగా వుంటుందని అది తెల్లరాయితో చేయబడుతుందని దానిమీద మరొక క్రొత్త పేరు చెక్కి వుంటుందని అనేకమంది బోధిస్తూ, వున్నారు. బైబిలు యాంత్రో మార్ఫిజం అనగా అలంకార రూపంలో వ్రాయబడి వుంది. వ్రాయబడియున్న సందర్భాన్ని బైబిల్ నుండి సమాధానం ఆశిస్తేనే తప్ప సమాధానం దొరకదు. ఆలోచన చేస్తే ప్రారంభ దినాలలో సృష్టించబడిన పక్షులకు జంతువులకు దేవుడు ఆదాము చేత పేర్లు పెట్టించినట్లు బైబిల్లో వ్రాయబడివున్నది.

ఆ తర్వాత కొన్ని స్థలాలకు మనుషుల పేర్లు పెట్టారు. (కీర్తన 49:11, ఆది 4:17, ద్వితీయో 3:14 గమనిచండి) పితరులకు గుర్తుగా కొన్ని పేర్లు పెట్టి పిలిచిన సంఘటనాలు బైబిల్లో ఉన్నాయి.

ఆ తర్వాత కాలంలో మనుష్యుల పేర్లు, అలాగే నంబర్లను కూడా పేర్లుగా ఉపయోగించటం జరిగింది. ఎడ్వడ్ హేలీ ఒకతోకచుక్కను కనుక్కొని ఆతోక చుక్కకు తన పేరే పెట్టుకున్నాడు. దాన్నే మనం హేలీ తోకచుక్క అంటున్నాం. ఇటీవల కాలంలో అంతరిక్ష రహస్యాలను పరిశోధిస్తూ వున్న నాసా (చీూూూ) అంతరిక్ష కేంద్రం ఆకాశంలో నవగ్రహాలేకాక 10వ గ్రహం కూడా వున్నది అని కూడా కనుగొన్నది cఖదీ 313c అని పేరు పెట్టారు.

బైబిల్లో కొన్ని పేర్లు మార్చి పిలవడాన్ని గమనించవచ్చు. అబ్రాము పేరును అబ్రహాముగాను, శారయి పేరును శారాగాను యాకోబు పేరును ఇశ్రాయేలుగాను మార్చి పిలవటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత సమాజంలో అసలు పేరుకంటే ముద్దుపేరుతో పిలుచుకోవటం ఫ్యాషన్ అయిపోయింది.

**2 దినవృ 7:14 నా పేరు పెట్టబడిన నాజనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును.**

## ప్రకటన గ్రంథంలో తెల్లరాయి - క్రొత్త పేరు ఏమిటి

**యెషయా 4:3 సీయోనులో శేషించిన వానికి, యెరుషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**యెషయా 62:12 పరిశుద్ధ ప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, ఆశింపతగిన దానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.**

పై మాటల అర్థం ఏమిటో ఆలోచించాలి. దేవుని పేరు పెట్టబడటం అంటే అర్థం ఏమిటో ఆలోచించాలి. పాత నిబంధన గ్రంథంలో యూదా ప్రజలు దేవుని జనాంగంగా పిలువబడ్డారు. అన్యజనులకు దేవుని జనాంగంగా అధికారం లేదు. క్రొత్త నిబంధన గ్రంథంలో అన్యజనాంగం కూడా దేవుని ప్రజలుగా అధికారం అనుగ్రహించబడ్డారు.

**యోహాను 1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**

గలతీ పత్రిక యూదులకు వ్రాయబడింది. అందువలన ధర్మ శాస్త్రానికి, విశ్వానికి తేడాను వ్రాస్తూ వున్నాడు. ఈ పత్రికలో పౌలు యూదులను మార్చడానికి ప్రయత్నం చేశాడు. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అన్యజనులకు వ్రాసింది. అన్యులకు క్రీస్తును గురించి వివరిస్తున్నాడు.

**ఎఫెసీ 2:11-20 కాబట్టి మునుపు శరీర విషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతి** లేనివారనబడిన మీరు ఆకాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులను నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తురక్తమువలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును, మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

**(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపొ.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1 పేతురు 4:16** ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.

**తెల్లరాయి**

ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని బైబిల్‌లో యేసుని గూర్చి వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్ల కాదు. గొర్రెవంటి స్వభావం కలిగిన వాడు అని అర్థం. అపవాదిని ఘటసర్పం అని బైబిల్ వర్ణిస్తుంది. అంటే నిజంగా అపవాది ఘటసర్పం కాదు. అటువంటి తంత్రాలు కలిగిన వాడని అర్థం. అలాగే తెలుపు అనేది పరిశుద్ధతకు గుర్తు.

**లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.**

అది పొందిన వారికి తెలుస్తుంది. రక్షణపొందిన వ్యక్తికి తన రక్షణ వున్నదో లేదో తాను పరిశుద్ధంగా జీవిస్తున్నాడో లేదో మనస్సాక్షి సాక్ష్యం ఇస్తూనే వుంటుంది. కాబట్టి తాను దేవునికి నమ్మకంగా బ్రతుకుతున్నాడో లేదో ఆవ్యక్తికే వ్యక్తిగతంగా తెలుస్తుంది. బైబిలు పట్టుకొని మందిరానికి వచ్చినంత మాత్రాన క్రైస్తవుడు కాలేడు. క్రైస్తవ్యం అనేది ఆచారం కాదు. ఆచరణీయం. దేవుని కోసం బ్రతికే వాళ్ళే క్రైస్తవులు.

**లేవీ 20:26 యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

**క్రైస్తవుడు పరిశుద్ధుడు**

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1 కొరింథి 1:2కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.**

తెల్లరాయి అంటే పరిశుద్ధ జీవితం క్రొత్త పేరు కంటే క్రైస్తవుడు. తెల్లరాయి మీద అనగా పరిశుద్ధ జీవితం మీద పాపము అనే మురికి పడకుండా చూచుకోవాలి.

**ఎఫెసీ 4:2 కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు.**

## ఎఫెసు సంఘము

**ప్రకటన 2:1ఎఫెసులో నున్న సంఘపు దూతకు ఇలాగువ్రాయుము.ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని ఏడు దీప స్థంభముల మధ్య సంచరించు వాడు చెప్పు సంగతులు ఏమనగా........**

**దూత అంటే ఎవరు?**

దేవ దూతలు అనే పదము పలు సందర్భాలలో రకరకాలుగా వ్రాయడం జరిగినది. యోబు గ్రంథము 1:6 లో దేవదూతలు అంటే దేవుని కుమారులు అని వివరించబడినది. నాలుగు సువార్తలలో దేవదూతలు అంటే దేవుని యొద్దనుండి పంపబడిన వార్తాహరులుగా పోల్చబడినది. గబ్రియేలు ఇలా దేవుని యొద్దనుండి పంపబడిన దేవదూత. పాత నిబంధనలో త్రిత్వములోని రెండవ వ్యక్తి దూత గా అనేక సంథర్భాలలో కనిపించాడు. అయితే ఇక్కడ వ్రాయబడిన దూత అనే పదము దేవదూతలకు చెందినది కాదు. ప్రకటన గ్రంథములో దూత అంటే సేవకుడు.

**ఫిలిప్పి.2:25. నా సహోదరుడు, జత పని వాడును, నా తోటి యోధుడును మీ దూత యూయైనఎపాఫ్రదితును మీ యొద్దకు పంపుచున్నాను.**

**2 కొరింథి. 8:23. తీతు ఎవడని ఎవరైనా అడిగిన ఎడల అతడు నాపాలివాడును, మీ విషయములో నా జతపనివాడునై యున్నాడనియూ, మన సహోదరులు ఎవరని అడిగిన ఎడలవారు సంఘమునకు దూతలును క్రీస్తు మహిమయూనై యున్నారని నేను చెప్పుచున్నాను.**

### ఏడు నక్షత్రములు

అనగా ఏడు సంఘములకు దూతలు .ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని

ఇక్కడ పట్టుకొని అనే పదమునకు గ్రీకు భాషలో క్రటైన్ అనే పదము వ్రాశారు. అనగా అరచేతిలో ఇమిడ్చి పట్టుకొనుట. ఇక్కడ రెండు అర్థాలు కనిపిస్తున్నాయి.

**1. సంఘము పూర్తిగా క్రీస్తు స్వాధీనంలో ఉండడము**

**యోహాను. 10:28. నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికినీ నశింపవు ఎవడునూ వాటిని నాచేతిలోనుండి అపహరింపడు.**

**2.** ఏడు అంటే ఏడు సంఘములు అని కాదు. సంపూర్ణ సంఖ్య

**ప్రకటన 2:2. నీ క్రియలను నీ కష్టమును, నీ సహనమును నేను ఎరుగుదును. నీవు దుష్టులను సహింపలేవనియూ అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

**1 సమూయేలు2:3. యెహోవా అనంత జ్ఞానియగు దేవుడు ఆయనే క్రియలను పరీక్షించు వాడు.**

**ఎఫెసి. 2:10 మరియూ వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై మనము క్రీస్తు యేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము 1తిమోతి. 6:19** గమనించండి.

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

అపోస్తలులు అంటే ఆది సంఘస్థాపకులు క్రీస్తుచేత నియమించబడినవారు. ఈ రోజున ప్రతి ఒక్కడు నేనే అపోస్తలుడిని అని ప్రకటించుకుంటున్నాడు. క్రొత్త నిబంధనలో ప్రవక్తలు లేరు, అపోస్తలులు లేరు. ఈ కాలంలో సేవకులు అని పిలువబడుచున్నారు. అపోస్తలులు అని చెప్పుకునేవారు రెండు లక్షణములు కలిగి యుండాలి అని బైబిల్ తెలియజేస్తుంది.

**1. యేసుక్రీస్తు ని చూచి ఉండాలి.**

**అపో.కా. 1: 21,22. యోహాను బాప్తీస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయూ మనతో కలిసియున్న వీరిలో ఒకడు మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట** అవశ్యమని చెప్పెను.

23 వచనమును గమనించండి.

**2. అపోస్తలుల చిహ్నములు కలిగియుండాలి.**

**2 కొరింథి. 12:12. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుట వలన అపోస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచబడెను.**

మరి ఇప్పుడు అపోస్తలులు పై లక్షణాలు కలిగి యున్నారా? ఎప్పుడో సూచక క్రియలు చేశాము అంటారు. ఇప్పుడు చెయ్యమంటే చెయ్యలేరు. కొంతమందిని అమాయకులను వంతలు పాడించుకుంటూ దేవుని జనాంగాన్ని నాశనం చేస్తున్నారు. ఈ రకమైన మోసగాళ్లు ఇప్పుడే కాదు ఆనాడు ఉన్నారు. ఎఫెసు సంఘము ఈ మోసగాళ్లను కనిపెట్టి ఉన్నది. అందుకే దేవుడు మెచ్చుకుంటున్నాడు.

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

ఆధునిక క్రైస్తవుల విధి.

**యోహాను 4:1.** ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలులోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.

**2 కొరింధి 11: 13-15.** ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.

**1 తిమోతి 4:1, 2.** అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.

**యాకోబు 3:15.** ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.

**యోహాను 16:2.** వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదరు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.

**ప్రకటన. 2:4.** నీకుండిన ప్రేమను వదిలితివి.

ఎఫెసు ప్రేమ కలిగిన సంఘము. ప్రేమ అంటే రక రకాలుగా పదములు ఉపయోగించబడ్డాయి. గ్రీకు భాషలో ఏరేస్ అంటే ప్రేమ . ఐతే ఇది పవిత్రమైనది కాదు. ఇద్దరు యవ్వనస్తుల మద్య ఉండే ఆకర్షణ అని అర్థము. అలాగే మరొక గ్రీకు పదము ఫిలియో. అంటే ప్రేమ అనే అర్ధము వస్తుంది. ఇది కూడా పవిత్రమైన ప్రేమ కాదు. ఇద్దరు అధికారుల మధ్య ఉండే ప్రేమ. ఇది కూడా తాత్కాలికమైనదే. ఆగాపే అనే పదము దేవుని ప్రేమ అని పవిత్రమైన ప్రేమ అని వ్రాయబడినది. ఇది బలమైన ప్రేమ, మార్పులేని ప్రేమ, శాశ్వతమైన ప్రేమ. నిష్కపటమైనది.

**పరమగీతము. 8:6.** ప్రేమ మరణమంత బలమైనది.

**రోమా 12:9.** నీ ప్రేమ నిష్కపటమైనదిగా ఉండవలెను.

**రోమా 13:10.** ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటే.

**1 కొరింథి. 8:1.** ప్రేమ క్షేమాభివృద్ధిని కలుగ జేస్తుంది.

**1యోహాను. 4:7.** ప్రేమించు ప్రతివాడు దేవుని మూలముగా పుట్టిన వాడు.

**ప్రకటన 2:5** నీవే ఏ స్థితిలోనుండి పడితివో జ్ఞాపకము చేసుకొనుము

తప్పిపోయిన కుమారుడు దూరదేశములో తన తండ్రి ఇంటిని జ్ఞాపకముచేసుకున్నాడు. మొదట పడిన స్థితిని జ్ఞాపకము చేసుకొనవలెను. ఎఫెసు సంఘమా నీ అపజయమును, నా ప్రేమను జ్ఞాపకము చేసుకో అనిప్రభువు కోరుచున్నాడు.ప్రకటన 2:5 మారు మనస్సు పొందుము. మారుమనస్సు పొందిన వ్యక్తి దేవుని సొత్తు అతనిలో నాలుగు మార్పులు ఖచ్చితంగా కనిపించాలి.

**1. లోకం విషయంలో...........యాకోబు. 4:4.**

**2. శరీరము విషయములో............రోమా. 8:6,7.**

**3. ధనము విషయములో.........ధనంతుడు దేవుని రాజ్యంలో ప్రవేశించ**

**4. నేను అనే స్వభావము విషయములో.......... ఇది సాతాను స్వభావము.**

**మొదటి క్రియలను చేయుము.**

మారు మనస్సు పొందిన తర్వాత ప్రభువు కృప పై ఆధారపడి మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించాలి. మొదటిజ క్రియలు అనగా మొదటి ప్రేమాను రాగాలు, ఉల్లాస ఉత్సాహములు దేవుని ఎడల కలిగి లోకమాలిన్యము అంటకుండా

జీవించాలి. అబ్రహాము విశ్వాసంతో దేవుని స్వరమును విని తన వారిని విడిచి వచ్చాడు అయానా కరువు రాగా ఐగుప్తుకి వెళ్లాడు ,ఐనా తన అవిధేయతను గుర్తించి మమ్రే వద్దకు వచ్చి బలిపీఠము కట్టి గుడారము వేశాడు. అలాగే ఎఫెసు సంఘమును ప్రభువు తన వద్దకు రమ్మంటున్నాడు.

**వాగ్దానము.**

**ప్రకటన2:7, 21:7 ఇక్కడ జయించువానికిచ్చు వాగ్దానము ఉన్నది. జయించువాడు, జయింపబడువాడు. అను రెండురకములు ఉన్నారు. జయించు వారికి రెండు వాగ్దానములు ఉన్నవి.**

**1.జీవ వృక్ష ఫలములను భుజించుట 2, పరదైసులో ఉండుట.**

లోకమునుజయించిన విజయము మన విశ్వాసమే ఇది క్రీస్తు ద్వారా జరిగినది.

1యోహాను 5:4, రోమా 8:37,1కొరింథి.15:5,7 గమనించండి

మొదటి ఆదాము పాపములో పడి శాపగ్రస్తుడు అయ్యాడు. ఆది. 3:22నుండి 24 వరకు. కానీ కడపటి ఆదాము వలన శరీరము , ఆత్మ అక్షయతను ,అమరత్వమును పొంది రక్షణలను పొందాయి. 2తిమోతి.1:1012. క్రొత్త నిబంధన యందు పరదైసు అనునది పారసీక పదము. దీనికి వనము అని అర్థము. పోగొట్టబడిన వనము వంటి సౌందర్యముగల పరదైసు మన ప్రభువుచేత సంపాదించబడినది.ఎఫెసులోని జయించిన వారికిచ్చిన వాగ్దానము మనకు కూడా ఉన్నది. మనము పరదైసులో

ఉంటాము.

**పిలుపు.**

**ప్రకటన 2:11 చెవి గల వాడు వినునుగాక.**

ఇది గంభీరమైన పిలుపు సంఘములతో అను మాటలు బహువచనముతో ఉన్నది. ఇది ఎఫెసు సంఘమునకు మాత్రమే కాక మనకునూ,రాబోవు తరముల వారికినీ చెందుతుంది. 2:5లో నీవు మారు మనస్సు పొందని ఎడల నేను నీయొద్దకు వచ్చి దీప్వ స్థంభమును తీసివేతును ప్రేమ చల్లారినందున ఈ సంఘములో దీప్వ స్థంభము తీసివేయబడినది. నేడు ఈ సట్టణము నాశనమై రెండు మైళ్ల దూరమున తిరిగి కట్టబడినది.ఇక్కడ ప్రస్తుతము కొన్ని సిదిలాలు , గుడిసెలు మాత్రమే యున్నాయి. సంఘము లేదు. దీప్వ స్థంభము తీసివేయుటను బట్టి కాబోటు దీనికి ఈ స్థితి సంభవించినది.. మరి మన స్థితి?????????????????????

## స్ముర్న సంఘము.

స్ముర్న అనగా గోళము అని అర్థము. చిన్న ఆసియాలో రెండవ పట్టణము ,అందమైనది.ఆసియా యొక్కఆభరణము,మకుటము, పుష్పరాజము అను పేర్లు కలిగియున్నది.దీని వీదులు చాలావిశాలమైనవి,సారవంతమైన హెర్మస్ లోయ పైన ఉన్నది, ఇది పెద్ద వ్యాపారకేంద్రము. నేటికీ స్ముర్న అభివృద్ధి చెందిన పట్టణముగా ఉన్నది. ప్రస్తుతము 2,50,000 పైగా ప్రజలు నివశిస్తున్నారు.ఇక్కడ యూదులు ఎక్కువగా నివశించారు, కాబట్టి రెండు లక్షల క్రైస్తవులకు శ్రమను కలిగించారు.పోలికార్ప్ అనే ఆనాటి బిషప్ ను హతమార్చారు. ఆసియాలో, రోమా సంస్థానంలో ఏగియస్ నదీ తీరంలో ఉన్నది. టర్కీలోని ఇజ్మీర్ గా దీనిని ప్రస్తుతం పిలుస్తున్నారు. క్రీ.పూ.600.పూర్వం ఒక రాజుచే స్ముర్న ద్వంసం చేయబడినది, 400 సం,లు పతనావస్థలో ఉన్నది.క్రీ.పూ.200లో స్ముర్న తిరిగి నిర్మించబడినది. ఎఫెసుకు 40 మైళ్ల దూరంలో ఉత్తరంన ఉన్నది. ఇది ఆనాటి మంచి ఓడరేవుపట్టణము.

**సంఘ స్థాపన:**

ఎప్పుడు జరిగినదో చారిత్రక ఆధారాలు లేవు. అపో.కా.19:10 ప్రకారం ఆసియాలో

ఉన్నవారితో స్ముర్న వారు కూడా వాక్యం విని ఉండాలి. ఆ కాలంలో సగంమంది క్రైస్తవులు ఉన్నారు.

**స్ముర్ణ సంఘము నకు మెప్పు**

**ప్రకటన. 2:9. నీ శ్రమను నీ దరిద్రతను నేను ఎరుగుదును.**

ప్రకటన. 2:9.స్ముర్న సంఘం ప్రారంభ దినాలలో పడిన శ్రమలు దేవుడు మరచి పోలేదు. ఆది సంఘం పడిన శ్రమలు వర్ణనాతీతం. దేవుని కోసం పడిన శ్రమలను మరచిపోవడానికి దేవుడు అన్యాయస్తుడు కాదు.

**కీర్తన. 139:2,4. నేను కూర్చుండుట లేచుట నీకు తెలియును, నాకు తలంపు పుట్టకమునుపే నీవు నా మనసు గ్రహించుచున్నావు.యెహోవా మాట నా నాలుకకు రాక మునుపే అది నీకు తెలిసేయున్నది.**

**1 థెస్సలోనిక 3:4.అట్టి శ్రమలను మనము అనుభవించుటకు నియమించబడినవారమని మీరెరుగరా?**

**అపో.కా. 14:22. అనేక శ్రమలు అనుభవించి దేవుని రాజ్యములో అడుగుపెట్టాలి.**

**శ్రమలు**

ఆనాడు స్మూర్నలో క్రైస్తవులు భరించరాని శ్రమలు అనుభవించారు. దేవుని అంగీకరించినందువలననే శ్రమలు అనుభవించాల్సివచ్చిందని కొందరు భావించారు. కొందరు మరణమునకు సైతము తెగించారు. దేవుని కోసం నిలువబడ్డారు.సంఘ పెద్ద అయిన పోలీకార్ప్‌ను రాజును పూజించమని ,యేసుని దూషించాలని బలవంతం చేశారు.పోలీకార్ప్‌ని చెట్టుకి కట్టేసి, చుట్టూ కట్టెలు పేర్చి నిప్పుపెట్టి చంపేశారు. ఆత్మ నియమమును ఎరిగిన దేవుని ప్రజలు శరీరమునకు విలువ ఇవ్వలేదు. ఇలా చాలా మందిని దారుణంగా ఆనాడు చంపేశారు.

దరిద్రత.

**హెబ్రీ. 10:34. ఎలాగనగా మీరు ఖైదులోనున్నవారిని కరుణించి మీకు మరి శ్రేష్ఠమయినదియూ,స్థిరమైనదియూనైన స్వాస్థ్యమున్నది అని ఎరిగి మీ ఆస్తి కోల్పోవుటకు సంతోషముతో ఒప్పుకుంటిరి.**

**హెబ్రీ. 11:24. మోషే పెద్దవాడైనపుడు విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనము కంటే క్రీస్తు నిమిత్తమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని అల్పకాల పాపభోగములు అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు.**

**యాకోబు. 2:5. ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందుభాగ్యవంతులుగాను,తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానం చేసిన రాజ్యమునకు వారసులు గాను ఉండుటకుదేవుడుఏర్పరచుకొనలేదా?**

**భూ సంభంద దారిద్ర్యానికి కారణాలు.**

**1.సోమరితనము.**

**సామెతలు. 6:10ఇంకొంచెం నిద్రించెదననికొంచెం కునికెదనని, కొంచెసేపు చేతులు ముడుచుకొని పరుండెదనని నీవనుకొనుచున్నావు అందుచేత దోపిడిగాడు వచ్చినట్టు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును.**

**సామెతలు. 10:4. బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును.**

**2.సుఖభోగములు కోరుకోవడం.**

**సామెతలు. 21:17. సుఖభోగములయందు వాంఛగావానికి లేమి కలుగును. 23:21. త్రాగుబోతులు, తిండిబోతులు దరిద్రులగుదురు.**

**3.చెడుస్నేహము.**

**సామెతలు 28:19.వ్యర్థమైన వాటిని అనుసరించువానికి కలుగుపేదరికము అంతా ఇంత కాదు. వ్యర్థమైనవి అనగా. జూదము,లాటరీలు, గుఱ్ఱపు రేసులు, షేర్లు వంటివి.**

**4. ఇచ్చేగుణము లేకపోవడం.**

**సామెతలు. 11:24. వెదజల్లి అభివృద్ధి పొందినవారు కలరు. తగిన దానికన్నా తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు.**

**ప్రకటన 2:9 నీ దరిద్రతను నేను ఎరుగుదును నీవు ధనవంతుడవే.**

**మత్తయి 6:20. పరలోకమందు ధనమును కూర్చుకొనుడి.పరలోక ఐశ్వర్యములు. వాగ్దానం చేయబడినవి.**

**సామెతలు.8:18 ఐశ్వర్య ఘనతలు స్థిరమైన కలిమియు.....నాయొద్ద ఉన్నవి.**

**సామెతలు 10:22. యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమునిచ్చును.**

**యాకోబు. 2:5 ఈ లోక విషయములో దరిద్రులైన వారిని విశ్వాసమందుభాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానం చేసిన రాజ్యమునకు వారసులు గాను ఉండుటకు దేవుడు ఏర్పరచుకొనలేదా?**

**ఆత్మీయ పెట్టుబడి.**

**లూకా.12:33. మీకు కలిగిన వాటిని అమ్మి వాటిని ధర్మము చేయుడి. పరలోకమునందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి.**

**పౌలు స్పందన.**

**ఫిలిప్పి 3:8.యేసుక్రీస్తు నిమిత్తము సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను.**

**1తిమోతి. 6:18. రాబోవు కాలమునకు మంచిపునాది తమకొరకు వేచుకొనుచు మేలుచేయువారును, సత్క్రియ అను ధనము గలవారును........తమ ధనములో ఇతరులకు పాలిచ్చు వారైయుండాలి.**

**ప్రకటన 2:9..........యూదులు కాక సాతాను సమాజపు వారి చేత నీకు కలుగు దోషమును నేను ఎరుగుదును.**

ఎఫెసు సంఘము దొంగ అపొస్తలులను కనిపెట్టి వారికి బుద్ధి చెప్పిన సంఘము. స్ముర్న సంఘము అబద్దపు యూదులను కనిపెట్టిన సంఘం అని దేవుడు మెచ్చుకుంటున్నాడు.

**నిజమైన యూదులు ఎవరు?**

**రోమా 2:28. బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాదు.శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు. అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు.**

పదిదినములు శ్రమ. స్ముర్న సంఘము. శ్రమ, ధరిద్రత, హింస అనే ముక్కోణములో విశ్వాసులు నలిగిపోయారు. డొమీషియస్ పది సంవత్సరములు క్రైస్తవులను ఊచకోత కోయించాడు. క్రీ. శ. 64నుండి 310 మధ్య కాలములో సంఘము భయంకరమైన శ్రమలకు గురి చేయబడినది. పౌలుకి యూదుల వలన ఎన్నో శ్రమలు కలిగాయి.అపో.కా. 13,14 అధ్యాయములు గమనించండి. యూదులలోనుండి క్రైస్తవులు అయినవారు ధర్మ శాస్త్రమును అనుసరించాలి అనే శ్రమ.

**ప్రకటన 2:10. మీరు శోధించబడునట్టు అపవాది మిమ్ములను కొందరిని చెరలో వేయబోవుచున్నాడు. ప్రాణాపాయము వచ్చినను నమ్మకముగా ఉండుము నేను నీకు జీవకిరీటము ఇచ్చెదను.**

అపవాది దేవుని పిల్లల ఎదుగుదలను ఓర్చుకోలేడు. యోబుని శోధించడానికి దేవుని అనుమతి అడిగాడు. దావీదుని శోధించాడు. దేవుని భక్తులను అనేకమందిని దేవుని అనుమతితో శోధించాడు. దేవుడు తన పిల్లల ఆత్మబలమును ఋజువుచేయుటకు అనుమతి ఇస్తాడు.కానీ ప్రాణము మీద అధికారము ఇవ్వడు. దేవుడు ఇచ్చిన రక్షణ ఉచితమే బహుమతికోసం పోరాడాలి. ఈ పోరాటములో అపవాది అడ్డు వస్తాడు. అలాగే దేవుడూ సహాయం చేస్తాడు. గెలుపు మన మీదే ఆధారపడి ఉంటుంది.మానవ జీవితమే ఒక పోరాటము. ఐతే ఆత్మీయపోరాటము పోరాడిన వారికే దేవుని దగ్గర బహుమతులు ఉంటాయి.

**బహుమానములు.**

**కిరీటము. అక్షయ కిరీటము. 1కొరింథి. 9:25.**

**మహిమ కిరీటము. 1పేతురు. 5:3,4.**

**నీతి కిరీటము. 2తిమోతి. 4:8.**

**జీవకిరీటము. ప్రకటన 2:11.**

**ఆనందాతిశయకిరీటము. 1 థెస్సలోనిక. 2:19**

**కిరీటము రెండు రకములు.**

**1. గ్రీకు భాషలో దయాడేన్ అనగా రాజులు ధరించుకొను కీరీటము.**

**2.గ్రీకు భాషలో స్టేఫినస్ అనగా పందెంలో గెలుపొందినవారు ధరించుకునే కిరీటము. హతసాక్షులు, లోకమును జయించినవారు ధరించుకునేది ఈకిరీటమునే.**

# ప్రకటనగ్రంథము   పెర్గము సంఘము

**ప్రకటన 2:12 –17. పెర్గములోనున్న సంఘపు దూతకు ఇలాగు వ్రాయుము. వాడియైన రెండంచుల ఖడ్గముగలవాడు చెప్పు సంగతులేమనగా.............సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని.............**

పెర్గము అనగా దుర్గము. గోపురము. చిన్న ఆసియా పడమటి బాగమున సముద్రమునకు 20 మైళ్ల దూరమున పెర్గము ఉన్నది. చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందిన పట్టణము. ఆసియాలో దీనిని మించిన పట్టణము లేదు.క్రీ.పూ. 282నుండి 133 వరకు సెల్యూనెడ్ రాజుల రాజ్యమునకు ఇది ముఖ్యపట్టణము. క్రీ.పూ. 133లో మూడవ అత్తాలస్ రాజ్యములన్నింటిని రోమీయుల వశము చేయగా రోమా పరగణములకు మఖ్య పట్టణముగా మారినది. ఇలా 400 సంవత్సరములు ముఖ్యపట్టణముగా ఉన్నది. సైకస్ నదీలోయలో శంఖు వంటి ఆకారము గల పెద్ద కొండపై ఈ పట్టణము కట్టపడినది.దీనిపై నుండి 15 మైళ్ల వరకు చూడగలము. పెర్గము వ్యాపారమందు ఎఫెసు ,స్ముర్ణ లను మించకున్ననూ, సంస్కృతి యందు మాత్రము చాలా అభివృద్ధి చెందినది. పేరు గాంచిన గ్రంథాలయము ఇక్కడ ఉన్నది. సాతాను సింహాసనమున్న స్థలములో కాపురమున్నది పెర్గము. ఇది మూడు రకాల ఆరాధనలకు కేంద్రమైనది.

**1.యస్క్లీపియన్ దేవతారాధన. ఈ దేవత స్నేహితుడు సర్పము. దీనికి దేవుని పిల్లలు సాతాను అని పేరు పెట్టారు.**

**2,రోమా చక్రవర్తి యైన కైసరు ఆరాధన**

**3.బాబేలు దేవాలయపు ఆరాధన. కోరేషు ద్వారా పారసీకమునకు , అక్కడనుండి పెర్గమునకు తరలింపబడినది. బాబేలు పట్టణము నిమ్రోదుచేత నిర్మింపబడినది. ఆది. 10:10, ఇతడు యెహోవా యెదుట పరాక్రమము గల వేటగాడు.**

**ఆది. 10:9. నిమ్రోదు అనుచరుల వలననే విగ్రహారాధన విస్తరించినదని చరిత్ర చెపుతుంది.**

**సంఘ స్థాపన.**

ఇక్కడ సంఘ  స్థాపన ఎలా జరిగిందో వివరముగా తెలియదు.బైబిల్ లో పెర్గము అనునది ప్రకటన 1:11,2:12నుండి 17 లో తప్ప మరి ఎక్కడను కనిపించదు. ఎఫెసులో పౌలు ఉజ్జీవకరముగా సువార్త ప్రకటించాడు. అపో.కా. 19 అధ్యాయం గమనించండి. అప్పుడే ఆ పరిసర పట్టణములలో సువార్త వ్యాపించి ఉండవచ్చు అలా సువార్త పెర్గమును చేరిఉ ంటుంది. ఏదిఏమైనా అక్కడ సంఘము ఉన్నట్టు అది ఏడు సంఘములలో ఒకటై నట్లు దేవుని గ్రంథములో వ్రాయబడియున్నది.

**ప్రకటన 2:12. వాడియైన రెండంచులు కలిగిన ఖడ్గము కలిగిన వాడు.**

**ప్రకటన 1:16.ఆయన నోట నుండి రెండంచులు కలిగిన వాడియైన ఖడ్గము ఒకటి బయలు వెళ్లెను.**

ఖడ్గము అంటే అక్షరార్థము కాదు గానీ దేవుని వాక్యము అలంకారముగా చెప్పబడినది.బైబిల్ అలంకార రూపములో వ్రాయబడినది. యేసు ని దేవుని గొఱ్ఱెపిల్ల అని పిలిచాడు బాప్తీస్మమిచ్చు యోహాను. అలాగని యేసు గొఱ్ఱెపిల్ల కాదు అటువంటి స్వభావము గల వాడు అని అర్థము. అలాగే సాతాను ఘట సర్పముతో పోల్చబడ్డాడు. అటువంటి స్వభామునును ఆ పోలిక చూపిస్తుంది. అలాగే ఖడ్గము అంటూ ఖండించునది. దేవుని వాక్యము పాపమును ఖండిస్తుంది.

**హెబ్రీ.4:12. దేవుని వాక్యము సజీవమై,బలము గలదై రెండంచులు కలిగిన ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉ ండి..**

**ప్రకటన 1:16.లోఖడ్గము నోటనుండి వచ్చింది. దేవుని నోటననుండి వచ్చు ఆయన వాక్కు అని అర్థము చేసుకొనవలెను. దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవడానికి దేవుని వాక్య సపోర్టు మాత్రమే తీసుకోవాలి. అంతేగానీ ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యానాలు చేయకూడదు.**

**మెప్పు**

**ప్రకటన 2:13. సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని**

సాతాను సింహాసనము ఉన్న ఈ స్థలములో క్రైస్తవులు చాలా శ్రమలను అనుభవించారు. అంతిప అను వ్యక్తిని దారుణంగా చంపేశారు. రాజును పూజించనందుకు అంతిపను ఇత్తడి ఎద్దును చేయించి దాని మద్యలో అంతిపను ఉంచి రోస్టుచేసి చంపేశారు. కాబట్టే దేవుడు అంతిపను మరచిపోలేదు. కాన్:స్టంటైన్ రోమా సామ్రాజ్యాన్ని పాలిస్తున్నాడు. అతనికి సర్వలోకానికి రాజు కావాలని కోరిక. క్రీ.శ.312లో అక్టోబర్ 27 తేదీన. మార్కడైస్ అనే రాజుతో యుద్దానికి వెళ్లి అపజయం పొందాడు. విచారంతో ఉన్న అతనికి ఒక కల వచ్చింది. ఒక సిలువ, సిలువ క్రింద పెద్ద జండా పట్టుకొని యుద్దానికి వెళితే జయం కలుగుతుంది అని. ఐతే ఆస్థాన శకునగాళ్లు, మంత్రికులు అది అపశకునం అని చెప్పారు. అదే దర్శనం మళ్లీ వచ్చింది. కాన్స్టంటైన్ యుద్దానికి వెళ్లి విజయం సాధించాడు. క్రైస్తవుడిగా మారాడు. స్ముర్న లోకాన్ని శత్రువుగా బావిస్తే, పెర్గము లోకంతో స్నేహం చేసి చెడిపోయింది. రాజును రాజ్యాని సాతానుడు గుప్పెట్లో పెట్లుకున్నాడు.

**తప్పుడు బోధలు.**

ఆరియస్ అనువాడు ఆనాడు సంఘంలో తప్పుడు బోధలను తీసుకొని వచ్చాడు.యేసు దేవుడు కాదు అనే తప్పుడు సిద్ధాంతాన్ని ప్రచారం చేయసాగాడు. నైస్ సభలో కాన్స్టంటైన్ మోడరేటర్:గా వ్యవహరించాడు. ఆరియన్ సిద్ధాంతాన్ని కొట్టిపారవేశాడు. ఆనాటి ఆరియన్ సిద్ధాంతమే నేటి యెహోవాసాక్షుల సిద్ధాంతం.ప్రీష్టులు, రెవరెండ్స్, ఈ సంఘమే ప్రారంభించినది. ప్రత్యేక దుస్తులు,ఆచారాలు సంఘంలో ప్రవేశించాయి.బిషప్పుకూడా చక్రవర్తి ప్రక్కన కూర్చునేవాడు. చక్రవర్తి చర్చికి అధిపతిగా ప్రకటించుకున్నాడు.ఆ దినములలో ఆకాశరాణి కూతురు రోగి కాగా దేవుడు స్వస్థపరిచాడు. అతని జన్మదినమే డిశంబరు 25. క్రిస్మస్‌గా ఆచరిస్తున్నారు. 300 సంవత్సరాల క్రితము సంఘాలలో క్రిస్మస్: ఆరాధన లేదు. ఆ తర్వాత అతేనియస్ బిషప్పు అయ్యాడు. కాన్స్టంటైన్ ఆరియన్ అనే దొంగ బోధకుడిని సంఘంలో చేర్చుకొన వలసినదిగా ఆదేశించాడు. అతేనియస్ ప్రార్థన చేస్తుండగా తెల్లవారేసరికి ఆరేనియస్ అనే దొంగబోధకుడు చనిపోయాడు.

**తప్పు**

**ప్రకటన 2:14. నీమీద కొన్ని తప్పులు మోపవలసియున్నది.**

**విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినుట.**

**1కొరింథి.10:20. అన్యజనులు అర్పించు బలులు దేవునికి కాదు దెయ్యములకే.**

**బిలాము బోధ. సంఖ్యా 31:16**

నికోలాయితుల బోధ. అపో.కా. 6:5లో ఏడుగురు శిష్యులలో నికోలస్ ఒకడు.తప్పుడు బోధలకు అలవాటు పడ్డాడు. ఇతని వలన తప్పుడు బోధలు సంఘములో ప్రవేశించాయి.

**ప్రకటన 2:16.మారుమనస్సుపొందుము.**

స్ముర్న , ఫిలదెల్ఫియాలను తప్ప మిగతా సంఘములను హెచ్చరిస్తున్నాడు. ఎక్కపాపం ఉన్నదో

**ప్రకటన 2:17సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక, జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాయినిత్తును. ఆరాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుందును; పొందిన వానికే గాని అదిమరి యెవనికిని తెలియదు.**

అనేకమంది క్రైస్తవ బోధకులు పైవచనాన్ని తప్పుగా అర్థం చేసుకొని తప్పుగానే బోధిస్తున్నారు. సొంతగా ఏదో చెప్తూ ఇది ఆత్మ వలన బయలుపరచబడింది అని అమాయకులైన క్రైస్తవులను మోసం చేస్తున్నారు. బైబిలుకి బైబులే

సమాధానాలు చెప్పాలి గాని ఎంతగొప్ప వ్యక్తి చెప్పి నా మనుష్యులు చెప్పే సమాధానాలను అంగీకారయోగ్యము కాదు. తెల్లరాయి అనగానే మెడకు తగిలించుకొనే ఒక విజిటింగ్ కార్డు లాగా వుంటుందని అది తెల్లరాయితో చేయబడుతుందని దానిమీద మరొక క్రొత్త పేరు చెక్కి వుంటుందని అనేకమంది బోధిస్తూ, వున్నారు. బైబిలు యాంత్రో మార్ఫిజం అనగా అలంకార రూపంలో వ్రాయబడి వుంది. వ్రాయబడియున్న సందర్భాన్ని బైబిల్ నుండి సమాధానం ఆశిస్తేనే తప్ప సమాధానం దొరకదు. ఆలోచన చేస్తే ప్రారంభ దినాలలో సృష్టించబడిన పక్షులకు జంతువులకు దేవుడు ఆదాము చేత పేర్లు పెట్టించినట్లు బైబిల్‌లో వ్రాయబడివున్నది.

ఆ తర్వాత కొన్ని స్థలాలకు మనుషుల పేర్లు పెట్టారు. (కీర్తన 49:11, ఆది 4:17, ద్వితీయో 3:14 గమనించండి) పితరులకు గుర్తుగా కొన్ని పేర్లు పెట్టి పిలిచిన సంఘటనాలు బైబిల్‌లో ఉన్నాయి.

ఆ తర్వాత కాలంలో మనుష్యుల పేర్లు, అలాగే నంబర్లను కూడా పేర్లుగా ఉపయోగించటం జరిగింది. ఎడ్వడ్ హేలీ ఒకతోకచుక్కను కనుక్కొని ఆతోక చుక్కకు తన పేరే పెట్టుకున్నాడు. దాన్నే మనం హేలీ తోకచుక్క అంటున్నాం. ఇటీవల కాలంలో అంతరిక్ష రహస్యాలను పరిశోధిస్తూ వున్న నాసా (చీూూా) అంతరిక్ష కేంద్రం ఆకాశంలో నవగ్రహాలేకాక 10వ గ్రహం కూడా వున్నది అని కూడా కనుగొన్నది ϲఖదీ 313ϲ అని పేరు పెట్టారు.

బైబిల్‌లో కొన్ని పేర్లు మార్చి పిలవడాన్ని గమనించవచ్చు. అబ్రాము పేరును అబ్రహాముగాను, శారయి పేరును శారాగాను యాకోబు పేరును ఇశ్రాయేలుగాను మార్చి పిలవటం గమనించదగ్గ విషయం. ప్రస్తుత సమాజంలో అసలు పేరుకంటే ముద్దుపేరుతో పిలుచుకోవటం ఫ్యాషన్ అయిపోయింది.

**2 దినవృ 7:14 నా పేరు పెట్టబడిన నాజనులు తమ్మునుతాము తగ్గించుకొని ప్రార్థన చేసి నన్ను వెదకి తమ చెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశమునుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును.**

**యెషయా 4:3 సీయోనులో శేషించిన వానికి, యెరుషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**యెషయా 62:12 పరిశుద్ధ ప్రజలనియు యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టబడును. యెరూషలేమా, ఆశింపతగిన దానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.**

పై మాటల అర్థం ఏమిటో ఆలోచించాలి. దేవుని పేరు పెట్టబడటం అంటే అర్థం ఏమిటో ఆలోచించాలి. పాత నిబంధన గ్రంథంలో యూదా ప్రజలు దేవుని జనాంగంగా పిలువబడ్డారు. అన్యజనులకు దేవుని జనాంగంగా అధికారం లేదు. క్రొత్త నిబంధన గ్రంథంలో అన్యజనాంగం కూడా దేవుని ప్రజలుగా అధికారం అనుగ్రహించబడ్డారు.

**యోహాను 1:12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.**

**ఎఫెసీ 2:11-20 కాబట్టి మునుపు శరీర విషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతిగలవారు అనబడిన వారిచేత సున్నతి లేనివారనబడిన మీరు ఆకాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులను నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తురక్తమువలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును, మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన**

ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

**(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపో.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1పేతురు 4:16 ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.**

## తెల్లరాయి

ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని బైబిల్‌లో యేసుని గూర్చి వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్ల కాదు. గొర్రెవంటి స్వభావం కలిగిన వాడు అని అర్థం. అపవాదిని ఘటసర్పం అని బైబిల్ వర్ణిస్తుంది. అంటే నిజంగా అపవాది ఘటసర్పం కాదు. అటువంటి తంత్రాలు కలిగిన వాడని అర్థం. అలాగే తెలుపు అనేది పరిశుద్ధతకు గుర్తు.

**లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.**

**లేవీ 20:26 యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

ది పొందిన వారికి తెలుస్తుంది. రక్షణపొందిన వ్యక్తికి తన రక్షణ వున్నదో లేదో తాను పరిశుద్ధంగా జీవిస్తున్నాడో లేదో మనస్సాక్షి సాక్ష్యం ఇస్తూనే వుంటుంది. కాబట్టి తాను దేవునికి నమ్మకంగా బ్రతుకుతున్నాడో లేదో ఆవ్యక్తికే వ్యక్తిగతంగా తెలుస్తుంది. బైబిలు పట్టుకొని మందిరానికి వచ్చినంత మాత్రాన క్రైస్తవుడు కాలేడు. క్రైస్తవ్యం అనేది ఆచారం కాదు. ఆచరణనీయం. దేవుని కోసం బ్రతికే వాళ్ళే క్రైస్తవులు.గలతీ పత్రిక యూదులకు వ్రాయబడింది. అందువలన ధర్మ శాస్త్రానికి, విశ్వానికి తేడాను వ్రాస్తూ వున్నాడు. ఈ పత్రికలో పౌలు యూదులను మార్చడానికి ప్రయత్నం చేశాడు. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక అన్యజనులకు వ్రాసింది. అన్యులకు క్రీస్తును గురించి వివరిస్తున్నాడు.

క్రైస్తవుడు పరిశుద్ధుడు

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1 కొరింథి 1:2కొరింధులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది**

**తెల్లరాయి అంటే పరిశుద్ధ జీవితం క్రొత్త పేరు కంటే క్రైస్తవుడు. తెల్లరాయి మీద అనగా పరిశుద్ధ జీవితం మీద పాపము అనే మురికి పడకుండా చూచుకోవాలి.**

**ఎఫెసీ 4:2 కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మకలిగించు ఐక్యమును కాపాడుకొనుట యందు శ్రద్ధకలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు.**

# ప్రకటన గ్రంథము - తుయతైర సంఘము.

చరిత్ర. తుయతైర పట్టణము చిన్న ఆసియాకు పడమటి పరగగణాలకు ముసియా, లిడియా సరిహద్దులలో యున్నది. ఇది పెర్గమునకు తూర్పుగా ఇంచుమించు 40 మైళ్ల దూరములో ఉన్నది. ఇది ఒకప్పుడుచాలా ప్రిద్ధికెక్కిన పట్టణము. దీనికి పూర్వపు పేరులు వేరుగా ఉన్నవి. ఆరోజులలో పెలోషియా, ఐహిప్ప అని పిలిచేవారు. క్రీ.పూ 280 లో అంతియొకయ రాజులలో ఒకరు ఈ పట్టణమును మరలా కట్టించి తుయతైర అని పెట్టాడు. తుయతైర అనే పేరుకు యజ్ఞము, దూపమువేయుట అనియూక్రమముగా మరణము సమీపించుట అని అర్థాలు ఉన్నాయి. ఈ పట్టణము చేతి పనులకు, రంగులకు ప్రసిద్ధి. లూధియా అను స్త్రీ ఈ పట్టణమునకు చెందినదే. లూధియా ఫిలిప్పిలో దేవుని వాక్యము విని అంగీకరించి ఇక్కడ సంఘ స్థాపన చేసినది. ఇక్కడ యూదులు ఉన్నారు. సోదె అడగడము వీరికి అలవాటు. ౹అపో.కా. 13:16.,19:13.౹

తుయతైరలో విగ్రహారాధన ఎక్కువగానే యున్నది. సూర్యదేవాలయము అపొల్లో దేవాలయము ఇక్కడ ఉన్నాయి. తుయతైర ప్రస్తుత పేరు అకేసార్. ఇప్పుడు ఇది మంచి రైల్వే స్టేషన్.

**సంఘ స్థాపన:**

లూధియా ఫిలిప్పిలో దేవుని వాక్యము విని అంగీకరించి ఇక్కడ సంఘ స్థాపన చేసినది అని అనేక మంది సేమకులను ఇక్కడకు ఆహ్వానించి వారిద్వారా సంఘం స్థాపించి ఉండాలి.

**ప్రకటన 18. అగ్ని జ్వాలల వంటి కన్నులు గలవాడు.**

**హబక్కూకు. 1:13. నీ కనులు దుష్టత్వమును చూడలేనంత నిష్కళంకమైనవి.**

**పరమగీతము5:12. అతని నేత్రములు నదీతీరమునందుండు గువ్వల వలే కనబడుచున్నవి. అవి పాలతో కడుగబడినట్టున్నవి**

కన్నులు అన్నింటిని చూస్తాయి. దేవుడు చూడడంలేదు అని అనుకోవడం అమాయకత్వం, అజ్ఞానము. అయనకు మరుగైయున్నది ఏదియూలేదు. ఆయన కనులు ఎక్స్‌రే కంటే పదునైనవి. దీనత్వాన్ని చూస్తూ జాలి పడుతున్నవి. ఆయన కనుదృష్టి మానవుల దుర్మార్గమును చూసి కోపముగా మారాయి. అగ్ని. తీర్పును చూచిస్తుంది. సొదొమాను చూసి అగ్నికి ఆహుతి చేశాడు. పాపిని ఇంకా ప్రేమిస్తున్న దేవుడు పాపమును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు. ఆయన లోకంలో శరీరధారిగా ఉన్నప్పుడు అనేకమారులు కన్నీరు కార్చాడు. ౹యోహాను. 11:35., హెబ్రీ5:7.౹ కానీ ఇప్పుడు అగ్ని జ్వాలలుగా కనులు కనబడుతున్నాయి. మూడు సంఘల కంటే ఈ సంఘము అవినీతికి, తప్పుడు బోధలకు తల వంచినది. అందుకే ఆయన కన్నులు అగ్నిగా మారాయి.

**అపరింజి వంటి పాదములు గలవాడు.**

అపరంజి అంటే గ్రీకుభాషలో స్వఛ్ఛమైన కల్తీలేని ఇత్తడి. ఫైన్‌బ్రాస్ అనే అర్థము వచ్చేవిధంగా ఉన్నది. ఇది కదలని,చాలా బలమైన శక్తిని చూచిస్తుంది. ప్రకటన గ్రంథము పూర్తిగా అలంకారముతో వ్రాయబడియున్నదని గ్రహించాలి. ఒకప్పుడు సముద్రము మీద నడిచిన సుకుమారమైన ఆయన పాదములు ౹మత్తయి. 14:25., యోహాను 12:1నుండి 8. మత్తయి. 27:27 ౹ ఇప్పుడు శ్రేష్ఠమైన ఇత్తడిని అనగా కఠినత్వాన్ని చూపిస్తుంది. ప్రత్యక్ష గుడారములో ఇత్తడి: ఇత్తడి బలిపీఠము. పాపములను బట్టి వచ్చు దేవుని తీర్పును చూచిస్తుంది. ఇత్తడి సర్పము. పాపములో ఉన్న ప్రజల ఎడల

దేవుని తీర్పును బయలుపరుస్తుది. దీనిని బట్టి ఇత్తడి తీర్పుకు గుర్తు అని దేవుడు తెలియజేస్తున్నాడు. ఆయన తిరిగి రాబోవునపుడు తీర్పును చూచించు పాదములతో క్రీస్తు విరోధిని, అబద్ద ప్రవక్తను త్రొక్కుతాడు ౹.ప్రకటన 19:15,21.,యెషయా. 63:2,3.౹

**మెప్పు.**

**ప్రకటన 2:18. నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను , నీ సహనమును నేను ఎరుగుదును.**

ఈ సంఘములో మంచి క్రియలు ఐదు ఉన్నాయి. ఎఫెసు సంఘము ప్రేమ, విశ్వాసమును కోల్పోయిన సంఘము. మొదటి ప్రేమను కోల్పోయినది. ఐతే తుయతైర సంఘములో మొదటి క్రియల కన్నా కడపటి క్రియలు ఎక్కువయ్యాయి. వీటిని చూస్తుంటే రూతు జ్ఞాపకం వస్తుంది. గమనించండి.

**రూతు. 3:10.౹ బోయజు సాక్ష్యము. ౹నీ మునుపటి సత్ప్రవర్తన కంటే వెనుకటి సత్ప్రవర్తన మరి ఎక్కువైనది.**

దేవునికి కావలసినది మంచి ప్రవర్తన. ప్రజల ముందు కాదు. దేవుని దృష్టికి నరుడు మంచివాడుగా కనిపించాలి.

**ప్రకటన. 3:2. నీ క్రియలు నాదేవుని ఎదుట సంపూర్ణమైనవిగా కనబడలేదు.**

**రోమా 2:6.,ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును.**

**11వ. దేవునికి పక్షపాతము లేదు.**

**తప్పు**

20,21వ. అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసి యున్నది. తాను ప్రవక్తనని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవు ఉండనిచ్చు చున్నావు.ఇది ఘోరమైన తప్పు. ఈ సంఘము అబద్ద ప్రవక్తలను కనిపెట్టలేదు. ఎఫెసు అబద్ద అపొస్తలులను కనిపెట్టినది, స్మూర్న దొంగ యూదులను కనిపెట్టినది. ఈ సంఘము అబద్ద ప్రవక్తలను కనిపెట్టలేదు. ఇది దేవుడు దోషముగా ఎంచాడు.తాను ప్రవక్తనని చెప్పుకుంటూ దేవుని జనాంగాన్ని మోసం చేస్తున్నవారు ఆనాడే కాదు ఈనాడు ఉన్నారు. ఎలా వారిని కనిపెట్టాలి?

**నేడు ప్రవక్తలు ఉన్నారా?**

ఉన్నారు అని బైబిల్ చదవని వారు వాదిస్తారు. లేరు అని బైబిల్ చెపుతుంది. ఐతే మనుషుల వాదనలతో మనకు అవసరము లేదు బైబిల్ ఏమి చెపుతుందో అదే మనము అనుసరించాలి. తుయతైర సంఘం చేసిన పొరపాటు మనం చేయకూడదు.

**హెబ్రీ 1:1 పూర్వకాలమందు నానా సమయములలో, నానా విధములుగా ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడెను.**

పూర్వకాలమందు ప్రవక్తల ద్వారా మన పితరులతో దేవుడు మాట్లాడాడు. ఇప్పుడు ఈ దినముల అంతమందు అంటే పాతనిబంధన రోజుల ముగింపులో కుమారుని ద్వారా వాక్యముతో మనతో మాట్లాడాడు. ఇక మాట్లాడేది ఏమీలేదు. మనం ఎలా బ్రతకాలి, ఎనా బ్రతకకూడదు అన్నివిషయాలు మాట్లాడాడు. ఇప్పుడు ప్రవక్తలు లేరు , మాట్లాడరు. ప్రపంచానికే సుప్రీమ్ అయిన యేసుక్రీస్తు వాక్యమై మాట్లాడాడు. సుప్రీమ్ మాట్లాడిన తర్వాత పనివారు మాట్లాడడానికి వీలులేదు. ఇప్పుడు అదే జరిగినది. ప్రవక్తల పాత్ర పాతనిబంధనలో అవసరం అయినది కాబట్టి ప్రవక్తలను ఉ పయోగించుకున్నాడు దేవుడు . ఇప్పుడు దేవుడే శరీరధారియై వచ్చి వాక్యమై మాట్లాడుతుంటే ఇంకా మధ్యవర్తులైన ప్రవక్తలు అవసరమా?

**రోమా10:7 వినుటవలన విశ్వాసం కలుగును.**

వినుట క్రీస్తుని గూర్చిన మాట వలన.ప్రస్తుతం దేవుని వాక్యము నరులతో మాట్లాడే బాధ్యత తీసుకున్నది. నో మీడియేటర్స్. దేవునికి నరునికి మధ్యవర్తి ఒక్కడే ఆయన క్రీస్తు యేసు అను నరుడు. ఇంక ప్రవక్తలతో దేవునికి పనిలేదు. ఈనాడు అనేక మంది ప్రవచనాలు చెపుతున్నారు, ప్రవక్తలమని అంటున్నారు. వారికి గురించి దేవుడు వేల సంవత్సరాల క్రితమే

చెప్పాడు.

**యిర్మియా14:14. యెహోవా నాతో ఇట్లనెను.ప్రవక్తలు నానామమున అబద్దములు ప్రకటించుచున్నారు.నేను వారిని పంపలేదు. నేను వారికి ఆజ్ఞ ఇయ్యలేదు. వారితో మాట్లాడలేదు.వారు అసత్య ధర్మమును,శకునములు మాయా తంత్రమును తమ హృదయమున పుట్టిన వంచనను ప్రకటన చేయుచున్నారు.**

దేవుడు ఈ ప్రవక్తలను నేను పంపలేదు అంటుంటే, నేను వారితో మాట్లాడలేదు అంటుంటే ఈనాటి ప్రవక్తలమని చెప్పుకునేవారు ఎవరు పంపితే ప్రవక్తల వేషం వేశారు? ఎవరు మాట్లాడితే దేవుడి మీదకు త్రోసివేసి దేవుడు మాట్లాడాడు అని ప్రజలను మోసం చేస్తున్నారు. ఆలోచించండి.

**యిర్మియా. 23:21. నేను ప్రవక్తలను పంపకుండిననూ వారు పరుగెత్తి వచ్చెదరు.నేను వారితో మాటాడకుండిననూ వారు ప్రకటించెదరు.**

**యిర్మియ. 27:14. మీతో చెప్పు ప్రవక్తలు అబద్దమే ప్రకటించుచున్నారు. నేను వారిని పంపలేదు.వారిమాటలు అంగీకరించవద్దు. ఇదే యెహోవా వాక్కు.**

**వీళ్లు ఎక్కడనుండి వచ్చారు?.**

అపవాది చేత పంపబడ్డారు. 2 కొరింథి. 11:14 సాతాను తానే వెలుగుదూత వేషం వేసుకుంటున్నాడు. గమనించండి.

**వీరు ఏమి చేస్తారు?**

దేవుని వాక్యం మీద ఆధారపడకుండా చేస్తారు.భక్తి ముసుగులో తమను తామే నాశనం చేసుకునే విధంగా అబద్దాలతో మోసగిస్తారు. నిజమైన క్రీస్తు సువార్తను అర్థం కానీయకుండా వాక్యము మీద అనుమానం రేకెత్తిస్తారు. దేవుడు మాట్లాడాడు అనీ, కలలు కన్నామని చెపుతారు. వాక్యం మాత్రం చెప్పరు.

**యిర్మియ. 23:25.కల కంటిని కలకంటిని అని చెప్పుచు నానామమున అబద్దములు ప్రకటించు ప్రవక్తలు పలికిన మాట నేను వినియున్నాను.**

**యిర్మియా. 29:8.ఇశ్రాయేలు దేవుడును, సైన్యములకు అధిపతియైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. మీమద్య ఉన్న ప్రవక్తలనైనను, మంత్రజ్ఞుల చేతనైనను మీరు మోసపోకండి. మీలో కలలు కనువారి మాట వినకండి.**

**1 యోహాను 4:1 ప్రియులారా అనేకులైన అబద్ధప్రవక్తలు లోకములో బయలు వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**1 యోహాను 2:18 చిన్న పిల్లలారా, యిది కడవరిగడయ, క్రీస్తు విరోధి వచ్చునని వింటిరి గదా ఇప్పుడును అనేకులైన క్రీస్తువిరోధులు బయలుదేరియున్నారు. ఇది కడవరిగడియ అని దీనిచేత తెలిసికొనుచున్నాము.**

**మత్తయి 7:15 అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి, వారు (చేతిలో బైబిల్ పట్టుకొని) గొఱ్ఱెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు గాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు.**

**2 పేతురు 2:1మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందరు, వీరు తమ్మును కొనిన ప్రభువును కూడా విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసి కొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.**

**యెజెబేలు అంటే.**

ఇక్కడ యెజెబేలు అంటే రోమాన్ కేథలిక్ మతమును గుర్తు చేస్తుంది. యెజెబేలును గురించి ఇక్కడ ప్రస్తావించడం లేదు . అలంకార రూపములో ఆనాటి తప్పుడు బోధలను, తప్పుడు మతాలను అర్థమయ్యే రీతిలో వివరణ ఇస్తున్నాడు. బైబిల్ అలంకారంగా వ్రాయబడినది. దీనిని ఇంగ్లీషులో యంత్రోమార్ఫిజమ్ అని అంటారు.

ప్రకటన గ్రంథమును పరిశీలించి ధ్యానించినపుడు నలుగురు స్త్రీలు ఈ గ్రంథములో కన్పిస్తారు. వారు

**1) యెజబేలు**

**(సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన):**

ప్రకటన 2: 20-23. అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది, ఏమనగా తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు, జారత్వముచేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు, వానిని మోసపరచుచున్నది. మాకు మనస్సు పొదుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని అది తన జారత్వము విడిచిపెట్టి మారు మనస్సు పొందనొల్లదు. ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సు పొందితేనేగాని, వారిని బహు శ్రమలపాలు చేతును. దాని పిల్లలను, నిశ్చయముగా చంపెదను, అందువలన అంతరాద్రియములను, హృదయములను పరీక్షించువాడను, నేనే అని సంఘములన్నియు తెలిసికొనును మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను.

**2) సూర్యుని ధరించిన స్త్రీ**

**(ఇశ్రాయేలు జనాంగమునకు గుర్తు, శిశువు క్రీస్తుకు సూచన):**

ప్రకటన 12: 1-4. ఇప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పన్నెండు నక్షత్రముల కిరీటముండెను. ఆమె గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను. అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహా ఘటసర్పము దానికి ఏడు తలలును, పది కొమ్ములును ఉండెను. దాని తల మీద ఏడు కిరీటములుండెను. దానితోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగమునీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను.

**3) వేశ్య (తప్పుడు మతానికి గుర్తు):**

**ప్రకటన 17: 1-8. ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తారజలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనపరచెదను. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి, అప్పుడతడు ఆత్మవశుడనైయున్న నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును, పదికొమ్ములునుగల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని, ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను, ముత్యములతోను, అలంకరింపబడినదై ఏహ్యమై కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తన చేత పట్టుకొనియుండెను. మర్మయ, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను . . . (ఆ వచనాలు గమనించండి.**

**(18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహా పట్టణమే.**

**4) పెండ్లికుమార్తె (దేవుని సంఘమునకు గుర్తు):**

**ప్రకటన 19: 6. అప్పుడు గొప్ప జనసమూహపు శబ్ధమును, విస్తారమైన జలముల శబ్ధమును, బలమైన ఉరుముల శబ్ధమును పోలిన యొకస్వరము సర్వాధికారియు ప్రభునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి.**

**ప్రకటన 21:2. మరియు నేను నూతనమై యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.**

అంతే కాకుండా యెజెబేలు లక్షణాలు కొన్ని ఇవ్వబడ్డాయి.

1.జారత్వము చేయుట(.1కొరింథి.5:1నుండి 3. 13 వ.) 2.విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినుట(1కొరింథి.10:19నుండి 22,) 3.మోసము చేయుట 4.చిల్లంగితనము అనగా మాంత్రిక విద్య 5.,ముఖమునకు

రంగుపూయుట(2రాజులు 9:22,30)., 6అబద్ద సాక్ష్యము పలుకుట(1రాజులు 21:1నుండి 16.) 7.దేవుని ప్రజలను హింసించుట(1 రాజులు 18:4.,13వ. సామెతలు17:26)

**గద్దింపు.**

మారు మనస్సు పొందని వారిని మంచం పట్టించెదను.బహు శ్రమల పాలు చేసెదను. బహు శ్రమలు అంటే ఏడేండ్ల శ్రమలు అనికూడా భావించవచ్చు. మారుమనస్సు లేనివారు సంఘములలో ఉంటారు. కానీ ప్రభువు వచ్చినపుడు ఎత్తబడరు. లోకమంతటిమీదకు రానైయున్న ఆ శ్రమలు అనుభవిస్తారు. (3:10) దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. మారుమనసు లేనివారి స్థితి ఇంతే.(లూకా 13:23 -27) వారు విశ్వసించారు గానీ వారి విశ్వాసం సరయినది కాదు. (యోహాను 2:23-25,రోమా 10:1-4) ప్రభువు అంతరింద్రియములను ఎరిగిన వాడు గనుక తను వారిని వశము చేసుకొనలేదు.(యిర్మియా 17:9,10) గనుక యధార్థముగా ఆయనను అంగీకరించనివారు ఎవరో , అంగీకరించిన వారు ఎవరో ఆయనకు ఖచ్చితంగా తెలుసు.

ప్రకటన 2:20,23 వచనాల్లో దానిపిల్లలు, అది అనే పదములు యెజెబేలుకు వర్తించునట్లు వాడుచున్నాడు. 23-29 వరకు నీ వారిని అతని అనే పదములు సంఘమునకు జయజీవితము గల వారికి వర్తించు నట్లు వాడు చున్నాడు. దాని అనగా యెజెబేలు పిల్లలు వేరు, దేవుని పిల్లలు వేరు. దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను.అంటే 23 వచనములో ఈమాట నరకమును చూచించిన మాట.

**వాగ్దానము**

యెజెబేలు వలన సంఘము అంతా మోసపోలేదు.దేవుని పిల్లలకు ప్రభువు గొప్ప వాగ్దానములు చేస్తున్నాడు. మీలో ప్రతి వానికి వాని వాని క్రియలు చొప్పున ప్రతి ఫలము ఇచ్చెదను.

23 వ. అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను.

ఇక్కడ నాక్రియలు అనగా దేవుని క్రియలు.,దాని క్రయలు అనగా యెజెబేలు క్రియలు.

23. యెజెబేలు క్రియలు చేసేవారు మరణానికి గురి అవుతారు.

- దేవుని క్రియలు చేయువారు అధికారము చేస్తారు.(లూకా. 19:16-19)
- అనేమైన వాటిమీద అధికారము(మత్తయి.( 25:20-23)
- ఆయనకు కలిగిన దానియంతటి మీద అధికారము (లూకా 12:42-44)
- సింహాసనము పై ఉండు అధికారము. (ప్రకటన 20:4)
- రాజ్యమును పాలించు అధికారము. (యషయ. 32:1)
- వారికి ప్రతి ఫలముగా అధికారము,కిరీటము బహుమానము ఇచ్చును.(

ప్రకటన 2:23,26,27)

నేను వచ్చు వరకు మీకు కలిగియున్నదానిని గట్టిగా పట్టుకొనుడి. 25వ. కలిగినది అనగా ప్రభువు ఇచ్చిన వరము చక్కగా ఉపయోగించినట్టయితే కిరీటము దొరుకుతుంది. గట్టిగా పట్టుకోవడం అంటే ఎన్ని శ్రమలొచ్చినా రక్షణను కాపాడుకోవడం

***అతడు ఇనుప దండముతో ఏలును.***

సాధారణంగా రాజుల దగ్గర బంగారముతో చేసిన దండము ఉంటుంది. ఎస్తేరు. 5:2) ఇనుపదండము దీనిని గ్రీకు భాషలో రబ్బాస్ అని అంటారు. దీని కొనయందు ఇనుప పన్ను ఉంటుంది. ఇనుము గట్టి మనస్సును చూచిస్తుంది. ఈ దండము మరికొందరి దగ్గర ఉంది. 2 రాజులు. 4:29, కీర్తన 23:4.

ఈ గొప్ప అధికారము క్రీస్తుకి ఉన్నది. (కీర్తన 2:9,10 ప్రకటన 19:15, 12:5.)

ఈ అధికారము క్రీస్తు తండ్రిద్వారాపొందినట్లు ఆయనను పోలి జీవించి తన పనిని నెరవేర్చేవారికి ప్రభువు ఈ అధికారము ఇస్తాడు.

***ప్రకటన 2:28 వారికి వేకువ చుక్కను ఇచ్చెదను.***

రాత్రి గడువగా తెల్లవారుజామున వేకువ చుక్క ప్రకాశించే విధంగా మరణము అనే రాత్రి గడిచిన తర్వాత భక్తులు పునరుత్థానము పొందడము అనే దానిని వేకువచుక్కగా పోల్చాడు దేవుడు.

దానియేలు 12:3 అనేకులను దేవుని వైపు త్రిప్పువారు నక్షత్రముల వలే ప్రకాశించెదరు.

అలాగయితే అట్టివారికి వేకువచుక్క వంటి మహిమ దేవుని వలన కలుగును.

ప్రకటన 22:16. లో యేసు నేను ప్రకాశమైన వేకువ చుక్కను అని చెప్పాడు. గనుక జయించిన క్రైస్తవుడే వేకువ చుక్కను కలిగిన వాడు. క్రీస్తుని ధరించిన వాడు. ప్రకటన 22:16లో క్రీస్తే వేకువచుక్క . జకర్యా 9:16లో ఆయన జనులు కిరీటమందలి రత్నముల వలే కనబడుచున్నారు. ఈ బహుమానములు పొందేవారు ఆరత్నములలో అమర్చబడిన నక్షత్రము కనబడినట్లు క్రీస్తు యొక్క ప్రతిబింబము వారిలో కనబడును.........................................ఆమేన్

# ప్రకటనగ్రంథము-సార్దీస్సంఘము

సార్దీస్ సంఘ చరిత్ర చాలా ఘోరమైనది.క్రీ.పూ. 700 వ సంవత్సరములో దీనికి సాటియైన పట్టణము లేదు.సార్దీస్ పట్టణము తుయతైర కు ఆగ్నేయంగా 35 మైళ్ల దూరములో ఉన్నది. ఇది టోములస్ అనే పర్వతముపై కట్టబడినది. టోములస్ పర్వతము 1500 అడుగుల ఎత్తు ఆ పైన విశాలమైన పీఠభూమి ఉన్నది. ఇక్కడ నివాసయోగ్యమైన వాతావరణము ఉన్నది కాబట్టి సార్దీస్ పట్టణమును కట్టారు.క్రోయానస్ అనే రాజు పాలించాడు. ఇతనికి 600 మిలియన్ల డాలర్ల ఆస్థి ఉన్నది.

పతనము

ఎంతో విశాల సామ్రాజ్యాన్ని స్థాపించాలి అనే ఉద్దేశ్యముతో క్రోయానస్ పర్షియా రాజైన కోరేషుతో తలపడ్డాడు.ఇదే సార్దీస్ పతనానికి తొలిపునాది. యుద్ధములో ఓడిపోయాడు. నున్నని కొండ కావడముతో శత్రువులు జయించలేక పోయారు. ఆ పర్వతమును అధిరోహించి సార్దీస్ని జయించుట కష్టమని గ్రహించిన కోరేషు ఒక ప్రకటన చేశాడు. ఏమిటంటే సార్దీస్ నున్నని కొండను ఎగపాకి పట్టణములో ఎలా ప్రవేశించాలో కనుగొనిన వారికి తగిన బహుమతి ఇస్తానని. హెయినీయోడీన్ అను భటుడు అవకాశముకోసం ఎదురుచూస్తుండగా సార్దీస్ భటుడి తల కిరీటము లోయలో పడినది. తన కిరీటం కోసం సార్దీస్ భటుడు దిగి తన కిరీటము తీసుకొని పైకి ఎక్కడం గమనించిన కోరేషు భటుడు అయిన హెయినీ యోడీన్ అను వాడు ఆ మార్గమును కనుగొని కోరేషుకు చెప్పాడు. సార్దీస్ రాజు యొక్క నిర్లక్ష్యము వలన శత్రు దాడిలో సార్దీస్ ఓడిపోయాంది. క్రీ.పూ546 లో కోరేషు సార్దీస్ని జయించాడు. క్రీ.పూ. 218 లో అంతియోకస్ అనే రాజు కోరేషు ఏ తంత్రాన్ని ఉపయోగించి సార్దీస్ని నాశనం చేశాడో అదేవిధంగా లెగోరాస్ అనే యుద్ధభటుని సహాయంతో దానిని జయించాడు.ఈ విధముగా రెండు సార్లు పతనమయింది.క్రీ.శ. 17 లో భయంకరమైన భూకంపం వలన నాశనమైనది. ఆ తర్వాత టైబీరియా అను చక్రవర్తి చేత తిరిగి కట్టబడినది. ప్రస్తుతము ఇది చిన్న పల్లెలాగా ఉన్నది. ప్రస్తుతం సార్దీస్ పేరు శర్తుకలెన్స్ అని పిలువబడుచున్నది.

***సంఘ స్థాపన.***

లిడియా పరగణాల యొక్క ప్రధాన బిషప్పు ఇక్కడ నివాసముండి సువార్త ప్రకటించారు అని సంఘ చరిత్ర చెపుతుంది వీరి వలన సంఘము ఏర్పడి ఉండవచ్చు.

***ఏడు నక్షత్రములు, ఏడు ఆత్మలు గల వాడు.***

అంథకారములో ఉండగా ప్రకాశమానమైన వెలుగుతో ప్రభువు ప్రత్యక్షమయ్యాడు.ఏడు ఆత్మలు అనగా యెషయా.

11:2 లో ఉన్నాయి. ఏడు అనునది సంపూర్ణ సంఖ్య. దేవుని జనాంగం సంపూర్ణత్వమును సాధించాలని దేవుని ఆశ.

**తప్పు**

ఇంతకు ముందున్న సంఘములలో మొదట మెప్పు తరువాత తప్పు కనిపించింది. కానీ ఈ సంఘములో మొదట తప్పు కనిపిస్తుంది

**1.నీవు జీవించుచున్నావన్న పేరు మాత్రము ఉన్నది గానీ నీవు మృతుడవే.**

రక్షణ పొందని వారు మృతులే.(లూకా. 9:59-60.,ఎఫెసి. 2:1.)ఈ సంఘానికి ఈ మాట చెప్పడం విచారకరము. ఎందుకంటే రక్షణ పొందిన సంఘస్తులు లోకానుసారంగా ప్రవర్తించడం బాధాకరము.

లూకా. 15:24. తప్పిపోయిన కుమారుడు చనిపోయి బ్రతికాడు.

**రోమా 8:13.మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన ఎడల చావవలసిన వారు గానీ................**

***2.నీ క్రియలు నా దేవుని ఎదుట సరియైనవిగా కనబడలేదు.***

మనము పరిపూర్ణలము కావాలని దేవుని కోరిక. అందుకే హెచ్చరిస్తూఉంటాడు. సరిచేయడానికి ప్రయత్నిస్తాడు.దేవుని గద్దింపు మన క్షేమముకోసమే నని భావించాలి.

**మత్తయి 5:18. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు.**

అసంపూర్ణ స్థితిలో అసూయలు,కలహాలు, పార్టీ తత్వాలు, శరీర కోర్కెలు, ఉంటాయి. సత్క్రియలు చేయడానికి మనము నియమించబడినవారము. దేవుని సహవాసంలో ఆనందమును రుచిచూచిన వారు తొలగిపోరు. సార్దీస్ సంఘస్తులు దేవునిలో ఎదగలేకపోయారు కాబట్టే దేవుడు గద్దిస్తున్నాడు.

***3.సంఘములో తన వస్త్రములను అపవిత్రపరుచుకున్నవారు ఉన్నారు.***

వస్త్రము అంటే ఆత్మకు కలిగిన రక్షణ వస్త్రములు.బైబిల్లో కొన్ని రకాల వస్త్రాలు ఉన్నాయి. గమనించండి.

- 1.ప్రశస్త వస్త్రము. (లూకా 15:22)
- 2 రక్షణ వస్త్రము. (యెషయ 61:10)
- 3.మలిన వస్త్రము.జకర్యా (3:3)
- 4.నీతి వస్త్రము. (యెషయ 61:3)

## దేవుని పిల్లలు ధరించుకోవలసినవి.

**1. క్రీస్తుని ధరించుకోవాలి.**

**గలతీ. 3:27. క్రీస్తులోనికి బాప్తీస్మము పొందిన మీరు క్రీస్తుని ధరించుకొనియున్నారు.**

**రోమా 13:14. ప్రభువైన క్రీస్తుని ధరించుకొనినవారై శరీరేశ్చలు నెరవేర్చుటకు శరీరవిషయమై ఆలోచన చేసుకొనుడి.**

అంటే శ్రమ పడే మనసు.

**1పేతురు 4:1. క్రీస్తు శరీరమందు శ్రమ పడెను గనుక మీరునూ అటువంటి మనస్సును ధరించుకొనుడి.**

నవీన స్వభావము.

**ఎఫెసి 4:24.నీతియు యదార్థ భక్తి గలవారై దేవుని పోలికగా సృష్టించబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.**

**యోబు 29:14 నేను నీతిని (ప్రభువును)వస్త్రముగా ధరించుకొంటిని గనుక అది నన్ను ధరించెను.**

**2. బలమును ధరించుకోవాలి.**

**యెషయ. 52:1.సియోను లెమ్ము...లెమ్ము నీ బలమును ధరించుకొనుము.**

దేవుని వాక్యములో శక్తి ఉన్నది.దావీదు 18వ కీర్తనలో యెహోవా నాబలమా అంటున్నాడు. ప్రభువునందు బలము పొందమని పౌలు చెపుతున్నాడు. దేవుని ధరించుకోవడం ద్వారా ఆత్మబలము కలుగుతుంది. ఈ బలము ఎందుకంటే లోకాన్ని

**1పేతురు. 5:8. నిబ్బరమైన బుద్ధిగల వారై మెళకువగా ఉండండి.**

**దేవుని హెచ్చరికలు చూడండి.**

1. క్రూరమైన తోడేళ్లు ప్రవేశించకుండా మెళుకువ. (అపో.కా. 20:28)
2. ప్రభువ రాకడ కొరకు మెళకువ. (మత్తయి. 24:42,43)
3 మనము పగటి వారముగనుక మెళకువ (రోమా 13:11-13. 1థెస్సలోనిక. 5:3-8)

***చావనైయున్న మిగిలిన వాటిని బలపరుచుము.***

యెహెజ్కేలు. 34:4., రోమా 14:1., 15:1-6.,గమనించండి. మనము మెళకువతో ఉన్నప్పుడే ఏఏ సమస్యలు వస్తున్నాయో వాటిని కనుక్కొని స్థిర పరుచుకోవాలి. సార్దీస్ మునిగిపోవుచున్న ఓడ వలే ఉన్నది. మునిగిపోయేవాటికి ఆరిపోయేవాటికి, చేయూతనివ్వాలి. నిద్రలోను, సోమరితనములో ఉన్న వారిని పురికొల్పాలి. (ఎఫెసి 5:14., హెబ్రీ 10:24,25) సంఘములోని మన ప్రణాళికలు ఆరిపోతున్న బొగ్గువలే ఉన్నాయి. వాటిని బాగా ఊది , బూడిదను ఎగురగొట్టి కణకణలాడేవిధంగా చేయాలి.

***నీవు ఎలాగు ఉపదేశము వింటివో జ్ఞాపకముచేసికొనుము.***

హెబ్రీ 10:32,33. ఆరంభములో ఎంతో ఉజ్జీవకరంగా ఉన్నవారు ఆత్మీయతలో తర్వాత నీరశించిపోతారు, రానురాను సన్నగిల్లి పోతారు. గలతీ 3:1-3, 5:7) అలాంటివారు మొదటి స్థితిని జ్ఞాపకం చేసుకొని ఆత్మీయంగా లేవాలని దేవుని కోరిక. దేవుని ప్రేమ శాశ్వతమైర ప్రేమ.

**మెప్పు.**

అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని వారు కొందరు నీయొద్ద ఉన్నారు.
సంఘమంతా అపవిత్రతకు జారిపోలేదు శేషము ఉన్నది.

**2కొరింధి 10:18. ప్రభువు మెచ్చుకొను వాడే యోగ్యుడు గానీ మనుష్యుడు మెచ్చుకొను వాడు కాడు.**

ప్రభువు సార్దీస్‌లో నమ్మకముగా ఉన్నవారిని మెచ్చుకుంటున్నాడు. శ్రమలు సంభవించినా వీరు దేవునికి నమ్మకముగా ఉన్నారు. దేవుని దృష్టి తనను ఎవరు యదార్థవంతులై వెదుకుతుంటారో అని ఆయన కనుదృష్టి వెదుకుతుంది. ఆయన దృష్టిలో సార్దీస్‌లోని కొందరు ఉన్నారు.

# ప్రకటన గ్రంథము- ఫిలదెల్ఫియ సంఘము.

***ఫిలదెల్ఫియ సట్టణ చరిత్ర :***

ఇది ఏడు సంఘములన్నింటిలో చిన్న సంఘము. సార్దీస్‌కి ఆగ్నేయంగా 30 మైళ్ల దూరములో ఉన్నది. క్రీ.పూ159-138 సం.లో పెర్గము ను పరిపాలిస్తున్న రెండవ అట్టాలస్ అను రాజు దీనిని నిర్మించాడు. ఫిలదెల్ఫియా అనే మాటకు గ్రీకు భాషలో సహోదర ప్రేమ అని అర్థము. అట్టాలస్ తన సోదరుడైన యూమినేస్‌ను ఎక్కువగా ప్రేమించేవాడు. కాబట్టి ఆ పట్టణమును ను నిర్మించి ఫిలదెల్ఫియా అను పేరు పెట్టాడు. ఇది మంచి సారవంతమైన భూమి కలిగినది. ద్రాక్షతోటలు ఇక్కడ ఎక్కువ కాబట్టి ద్రాక్షరసము తయారుచేయు కేంద్రముగా పేరు గాంచినది.

అయితే ఇక్కడ సమస్య ఏమిటంటే ఇది భూకంపకేంద్రము. ఇక్కడ ఎక్కువగా భూకంపాలు వస్తాయి.ప్రస్తుతము ఇది

మంచి రైల్వే స్టేషన్.

**ప్రకటన 3:7-13. ఫిలదెల్ఫియలో నున్న సంఘపు దూతకు ఇలాగు వ్రాయుము. దావీదు తాళపు చెవి కలిగి ఎవడును వెయ్యలేకుండా తీయువాడును,,ఎవడునుతియ్యలేకుండా వేయువాడునై యున్న సత్య స్వరూపియగు పరిశుద్ధుడు చెప్పు సంగతులు ఏమనగా......................**

ఇక్కడ ప్రభువు మూడు పేర్లతో పిలువ బడుచున్నాడు.

**1. సత్యస్వరూపి.**

తండ్రియైన దేవుడు సత్యమైయున్నాడు. యేసు క్రీస్తు సత్యమై యున్నాడు(యోహాను 14:6)పరిశుద్ధాత్మ దేవుడు సత్యస్వరూపియైన ఆత్మ. ఐతే సత్యము యొక్క పూర్తి స్వరూపము క్రీస్తులోనే ఉన్నది.

**2.పరిశుద్ధుడు.**

దేవుడు పరిశుద్ధుడు అని స్థుతించబడుచున్నాడు.(యెషయ 6:3) ఆయన నామము పరిశుద్ధమైనది. (కీర్తన.111:9) పాపులను పరిశుద్ధులుగా మార్చువాడు పరి
శుద్ధతలో నిలువబెట్టువాడు. (1కొరింథి1:2, హెబ్రీ10:14)

**దావీదు తాళపు చెవులు గల వాడు**: తాళపు చెవులు అధికారమునకు గుర్తు. క్రీస్తే సర్వాధికారి.(రోమా 9:5.మత్తయి 28:18)

**పరలోకపు తాళపు చెవులుగలవాడు:** మత్తయి16:19. పరలోక రాజ్యపు తాళపు చెవులు నీకిచ్చెదను.

**మరణము యొక్క తాళపు చెవులు గల వాడు:** ప్రకటన 1:18. మరణము యొక్కయూ, పాతాళలోకం యొక్క తాళపు చెవులు నాస్వాధీనములో ఉన్నవి.

నాలుగు రోజుల ముందు చనిపోయిన లాజరును బ్రతికించాడు, ఆయన మరణించి మరణమును ఓడించి తిరిగి లేశాడు. ఆయన తిరిగి వచ్చునపుడు ఆయన శబ్దము విని మరణించిన వారందరూ తిరిగి లేతురు. (యోహాను 5:25,28,29 1కొరింథి. 15:51-55)

**మరెన్నడు ఉండకుండ మరణమునే మింగివేస్తాడు:**

ఆయన పాతాళము యొక్క చెవులు గల వాడు. ప్రకటన 1:18. దూతలు పాపము చెసినపుడు పాతాళములో బందించి భద్రము చేశాడు.

(2 పేతురు 2:4,యూదా 6వ)

మారు మనసు పొందని దొంగను పాతాళమునకే పంపాడు. నమ్మని పాపాత్ములందరూ పాతాళములోనే ఉన్నారు. అంత్య దినమున వారిని పాతాళమునుండి విడిపించి తీర్పు తీర్చి నరకానికి పంపనైయున్నాడు.

(ప్రకటన 20:11-15)

పరిశుద్ధ లేఖనములు విప్పుటకు ఆయనే తాళపుచెవి. ఆయన లేకుండా బైబిల్ ఆర్ధము కాదు . ఎల్యాకీము క్రీస్తుకు సాదృశ్యముగా ఉన్నాడు. (యెషయా 22:20-22)

.సంఘము యొక్క మంచి లక్షణములు.

8వ. ఈ సంఘమందు తప్పు ఏమియూలేదు గద్దింపుగానీ ఖండింపుగానీ లేదు.

నీక్రియలు నేను ఎరుగుదును.

ఈ సంఘ క్రియలు మంచివిగానే కనబడుచున్నవి. సత్క్రియలందు ఆసక్తి గల సంఘము. (తీతు '2:14, 3:8)

**వాక్యము గైకొన్న సంఘము:**

8వ. నీకున్న శక్తి కొంచెమైయుండినను అను మాటను చూడగా ఆ సంఘము అప్పటికి కొన్నాళ్ల క్రితమే స్థాపించబడినదని అర్థము అవుతుంది. అందరూ పేదలు అయినా వారిలో కొన్ని శ్రేష్టమైన లక్షణములు కనబడుచున్నవి.దేవుని మంద

చిన్నమంద. లూకా 12:32) అయినా వాక్యమును ప్రేమించిన వారు. వారు వాక్యమును వినువారు కాదు, గైకొను వారు.

**నానామమును ఎరుగననలేదు:**

ఎరుగననుట దేవదూషణతో సమానము. ఎరుగననలేదు అంటే ఎన్ని కష్టాలయినా పడ్డారు. దేవుని ఎప్పుడూ ఎరుగననలేదు అందుకే ఇప్పటికీ నిలచియున్నది.

**ఫలితములు:**

దేవుని వాక్యమును గైకొని ఆయన నామము నిమిత్తము నిలిచిన సంఘము కొరకు మూడు ఆధిక్యతలు ఉన్నాయి.

**1.ఇదిగో ఎదుట తలుపు తీసియుంచి యున్నాను.**

- ద్వారములు అనేకములు ఉన్నాయి. రక్షణ ద్వారము క్రీస్తే. ( యోహాను 10:9)
- విశ్వాస ద్వారము తెరచువాడు ఆయనే. (అపో.కా. 14:27)
- సహవాస ద్వారము ( ప్రకటన 3:20)
- ఆకాశపు ద్వారములు( మలాకి 3:10)
- వెయ్యేండ్ల పరిపాలనలో ప్రవేశించు ద్వారము(యెషయ 26:2)
- పరలోక ద్వారము (ప్రకటన 4:1)
- పరిశుద్ధ పట్టణపు ద్వారము ( ప్రకటన 21:12,13, 25)

ఈ ద్వారములన్నింటిని తెరుచువాడు క్రీస్తే. అయితే ఇక్కడ చెప్పబడిన ద్వారము సువార్త ద్వారము. ఇదిగో నీయెదుట తలుపు తీసి యుంచి యున్నాను అంటే వాక్యము గైకొని నిలిచియున్న సంఘము ఎదుట చుట్టు ప్రక్కల గ్రామములలో సువార్త వ్యాపింప జేయుటకు ద్వారము తెరెచెనని ఇక్కడ అర్థము.

2. యూదులు కాకయే తాము యూదులమని చెప్పుకొని సాతాను సమాజపు వారిని రప్పించెను. వారు వచ్చి నీ పాదముల మీద సాగిలపడి నమస్కారము చేసి ఇదిగో నేను నిన్ను ప్రేమించితినని తెలుసుకొనునట్లు చేసెదను.( ప్రక. 3:9)

యూదుల యొక్క గొప్ప నిరీక్షణ, ఆశ ఏమిటంటే నూతన యుగంలో తమను బాధ పెట్టినవారు తమ వద్దకు వచ్చి సాగిలపడుదురు అనునది. (యెషయ 45:14,49:23.,60:14. జకర్యా 8:39,44)

వారు వంశమునకు యూదులైనను సాతాను సమాజమని ప్రభువు చెప్పుచున్నాడు.(అపో. కా .17:12) వారిని నీయొద్దకు రప్పించెదను అంటే ఇప్పుడు నిజమైన యూదులు ఆత్మీయంగా అర్థము దేవుని సంఘమే. (గలతీ 3:29.,6:16) అబ్రహాము విశ్వాసులకు తండ్రి . విశ్వాస సంభందులే అబ్రహాము కుమారులు . ఈ ఆదిక్యత సంఘమునకు ఇవ్వబడినది.శారీరకముగా యూదులైన వారు అంతరంగికంగా యూదులైన సంఘము ఎదుట సాగిల పడుదురని ప్రభువు చెప్పుచున్నాడు. నేటికినీ యూదులకు కఠిన మనస్సు ఉన్నది. (రోమా 11:25)

వారు క్రీస్తుని అంగీకరించని కారణముగా సాతాను సమాజముగా ఎంచబడ్డారు. క్రీస్తుని ఎరుగని వారి స్థితి ఇదే.యూదులై యుండి తమ యూదా మతాచారములను విడిచి అన్యదేశస్తుల సాంప్రదాయాలను ఆచరిస్తున్నారుగానీ దేవుని నమ్మడంలేదు ఇది బాధాకరము.

**3.శోధన కాలములో కాపాడతాను.**

ప్రకటన 3:10.నీవు నాఓర్పువిషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటిమీదకు రాబోవు శోధన కాలములో నేను నిన్ను కాపాడెదను.

మనము ఆయన వాక్యమందు నిలచియుంటేనే అయన మనలను కాపాడ గలడు. (యోహాను 8:31,32)

- ఈ కాలమును గూర్చి ఇలా ఉంది.
- ఆపద తెచ్చు దినము.(యిర్మియా 30:7.,)
- మహోగ్రత దినము. (యిర్మియా 30:23)
- యెహోవా దినము బహు భయంకరము. (యోవేలు 2:11)
- ఘోరమైన శ్రమ దినము(ఆమోస్ 8:10)
- ఉపద్రవమును, మహా నాశనము కలుగు దినము.(జఫన్య 1:14-18)
- ఎవరూ సహింపలేని దినము. (మలాకి 3:2)
- ఉరివచ్చునట్టు వచ్చు దినము. (లూకా21:34-36)
- గొఱ్ఱెపిల్ల ఉగ్రత దినము (ప్రకటన 6:17)

ఈ కాలములో సంఘమును దేవుడు కాపాడతాడు. ఎలాకాపాడతాడో చూడండి.

**1థెస్సలోనిక 5:9. ఉగ్రత పొలగుటకు మనలనుదేవుడు నియమించలేదు.**

కాబట్టి ఈ ఉగ్రత దినములలో సంఘము భూమిమీద ఉండదు. ఏడేండ్ల శ్రమల కాలము (ప్రకటన 4:1-19)వరకు ఉంటుంది. అదే తీర్పుకాలము. ఈ కాలములో దేవుని సంఘము భూమిమీద ఉండదు. ఎలాగంటే ప్రకటన 1నుండి 3 అద్యాయములలో సంఘము అనే పేరు 19 సార్లు ఉన్నది. సంఘము భూమిమీద ఉన్నట్లు ఉన్నది.ప్రకటన 4 నుండి 19 అధ్యాయాల వరకు సంఘము అను పదము కనిపంచుట లేదు, సంఘము భూమిమీద అన్నట్లుకూడా లేదు.

ప్రకటన 7:3,4., 12:17 13:10 .,14:12 లలో కనబడుచున్నవారు యూదులే కానీ సంఘస్తులు కారు. కనునక ఆ శ్రమల కాలములో సంఘము ఎత్తబడుట ద్వారా దేవుడు కాపాడతాడు.లోతు సోయరుకు వచ్చిన తర్వాతనే సోదోమాని దేవుడు అగ్నికి ఆహుతి చేశాడు. (ఆది. 19:15-26)రాహాబు కుటుంబము బయటకు వచ్చిన తర్వాతనే ఎరికోని కాల్చారు. (యెహోషువ. 6:22-26)అలాగే సంఘము ఎత్తబడిన తర్వాతనే లోకము మీద తీర్పు కుమ్మరింపబడుతుంది. (యెషయ26:21)

**హెచ్చరిక.**

ప్రకటన 3:11 నేను త్వరగా వచ్చుచున్నాను ఎవడును నీ కిరీటమును అపహరింపకుండునట్టు నీ s ˊ ం కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము

రక్షణ పోదు గానీ బహుమానము పోతుంది..రక్షణ విశ్వాసం ద్వారా కలిగేది. అది దేవుని వరము, నిత్యమైనది.(ఎఫెసి 2:8,9.,హెబ్రీ 5:9,10.)కిరీటము పనిని బట్టి వచ్చేది. కాబట్టి యోగ్యముగా ప్రవర్తించుచు ప్రభువు పని విశ్వాసంతో నమ్మకంగా కొనసాగించాలి. (అపో. కా. 20:24)

నీకు కలిగినది అంటే........ప్రభువు నీకు ఇచ్చిన పరిచర్య

గట్టిగా అంటే..........నమ్మకముగా

నెరవేర్చకపోతే కిరీటము దొరకదు. (2 తిమోతి.2:5)

దేవుని గ్రంథములో కొందరు తన అవిదేయతను బట్టి తమ ఆధిక్యతను కోల్పోయారు.

ఏశావు జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( ఆది. 25:29-34) రూబేను కూడా జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( ఆది. 49:3,4., 1దిన 5:1,2) షెబ్నా జ్యేష్ఠత్వమును కోల్పోయినది కేవలము అవిధేయత వలననే.( యెషయా 22:15-22) సౌలు రాజ్యము దావీదునకు ఇవ్వబడినది అవిధేయత వలననే (1సమూ. 13:13,14) యూదా అపోస్తలత్వము మత్తతీయకు ఇవ్వబడినది కేవలము అవిధేయత వలననే (అపో.కా 1:24-26)

యూదుల వాగ్దానములు అన్యుల స్వంతం అయ్యింది కూడా........(రోమా 11:11.,అపో.కా. 13:45-48)

కనుక ప్రభువు మనకు అప్పగించిన బాధ్యతలను నమ్మకముగా నెరవేర్చని ఎడల బహుమానములు పోగొట్టుకొందుము.

**వాగ్దానములు.**

ప్రకటన 3:12. లో జయించు వారికి ఐదు వాగ్దానములు ఇవ్వబడ్డాయి.

1.జయించు వానిని నా దేవుని ఆలయంలోఒక స్థంభముగా చేసెదను.

పేతురు,యాకోబు,యోహానులు ఆది సంఘమునకు స్థంభములుగా ఎంచబడ్డారు. (గలతీ 2:9)

స్థంభము కదలనిది 1కొరింథి. 15:58) స్థిరముగా ఉండునది. (2తిమోతి. 4:6,7)భారము భరించునది. (ప్రకటన 2:3)

యిర్మియాకు ఇనుప స్థంభము అని పేరు. (యిర్మియా 1:18)

అవిధేయత కలిగన వారు ఈ స్థానములోనికి రాలేరు. స్థంభము స్థిరముగా లేనట్లయితే ఆలయమునకు ప్రమాధము. ప్రతి ఒక్కరూ గుర్తించవలసిన సత్యమిది.

2. అందులోనుండి ఇక మీదట వెలుపలికి పోడు.

సంఘ సహవాసము విడిచిపెట్టకూడదు.కీర్తన 23:6 చిరకాలము యెహోవా మందిరములో నివాసం చేయాలి. ఫిలదెల్ఫియా లో భకంపములు ఎక్కువ గనుక పట్టణములోనుండి, ఇళ్లలోనుండి వెలుపలికిపోయేవారు. ఐతే దేవుని పట్టణములో ప్రవేశించువాడు శాశ్వతముగా నిలిచిపోతాడు.

**3 నాదేవుని పేరు వానిపై వ్రాయుదును.**

లేవీ 11:44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేల మీద ప్రాకు జీవరాసులలో దేనివలన మిమ్మును మీరు అపవిత్రపరచుకొనకూడదు.

**లేవీ 20:26. యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నా వారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని.**

**కీర్తనలు 99:3 భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు. యెహోవా పరిశుద్ధుడు.**

**యెషయా 4:3 సీయోనులో శేషించినవానికి యెరూషలేములో నిలువబడిన వానికి అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.**

**1 కొరింథి 1:2కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తు యేసునందు పరిశుద్ధ పరచబడినవారై పరి శుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు, నామమున ప్రతిస్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.**

అతడు దేవుని సేవకు ప్రతిష్టించబడినవాడు,దేవునికొరకే జీవించి సేవించువాడు అని భావము. (గలతీ 2:20)పాపియైన మానవుడికి దేవుడు ఇంత ఆదిక్యతను ఇచ్చాడంటే ఎంత ప్రేమ గలిగినవాడు. నరులకు దేవుని ప్రాధాన్యత అర్థం కాలేదనే చెప్పాలి. దేవుని నమ్ముతున్నారు, కానీ ఆయన శక్తిని ఆశ్రయించడంలేదు. దేవుని పేరు పెట్టబడిన దేవుని జనాంగముదేవుని కోసం బ్రతకాలి. లోకం కోసం కాదు.

4.నూతనమైన యెరూషలేము అను నాదేవుని సట్టణము పేరు వానిమీద వ్రాయుదును.

అనగా పరలోకము లో పౌరసత్వము కలిగిన వాడు. (ఫిలిప్పి 3:20)

నా క్రొత్తపేరు వ్రాయుదును. (ప్రకటన 19:12)**ఏమిటా క్రొత్తపేరు.**?

...శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈఇద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధాన పరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు

సమాధానకారుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము, కాబట్టి మీరిక మీదట పరజనులును, పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏకపట్టణస్థులును దేవుని యింటివారునైయున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తులులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు.

(16వ వచనం) గమనిస్తే సిలువవలన, ధర్మశాస్త్రము వలన వచ్చిన ద్వేషమును సంహరించి దాని ద్వారా వీరిద్దరిని అనగా యూదులను, అన్యజనులను ఏక శరీరంగా చేసి తన యందు నూతన పురుషుడిగా సృష్టించాడని పౌలు బోధిస్తున్నాడు. ఆ నూతన పురుషుడే ప్రపంచ మేధావుల, జ్ఞానుల ఆలోచనలకు అందని **నూతన పురుషుడు క్రైస్తవుడు.**

**అపొ.కా 11:26 వారు కలిసియొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి.**

**1 పేతురు 4:16 ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గు పడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను.**

క్రైస్తవుడు అనేపేరు మనకు పెట్టబడినది. దానిని కాపాడుకోవాలి. అప్పుడే దేవుని బహుమానాలు మనము స్వంతము చేసుకోగలము. …………ఆమేన్

# ప్రకటనగ్రంథము – లవొదికయసంఘము

లవోదికయ అను పేరు గల పట్టణములు ఆరు ఉన్నాయి. కానీ ప్రకటన గ్రంథములో నున్న పట్టణము లైకస్ నది ఒడ్డున ఉన్నది. ఇది ఫిలదెల్ఫియాకు ఆగ్నేయంగా 70మైళ్ల దూరములో ,ఎఫెసుకు తూర్పుగా 100 మైళ్ల దూరములోను, కొలస్సికి 12 మైళ్ల దూరములోను, హియరపోలికి 13 మైళ్ల దూరంలోను ఉన్నది. దీనిని సిరియా వాడైన అంతియోకస్ క్రీ.పూ. 3 వ శతాబ్దములో కట్టించి తన భార్య అయిన లవోడీస్ పేరున లవోదికయ అని పిలిచాడు. ఇది ఎఫెసు నుండి పెర్గమునుండి ఆసియావైపు వెళ్లు గొప్ప రహదారిమీద ఉన్నది. అందువలన ఇది గొప్ప వ్యాపార కేంద్రముగా ఉన్నది. ఇందులో వెలగల వస్త్రములు ఈదినములలో టెర్లిన్,టెరికాటన్ ఉన్నట్టు అప్పుడు లవోదికయలో ట్రమిట్, ట్రిమిటేరియన్ అను వస్త్రములు కు ప్రసిద్ధి గా ఉండేది. వైలెట్,నలుపు రంగు గల ఉన్నికి ప్రసిద్ధి. వైద్యమునకు మంచి కేంద్రము. ముఖ్యముగా కండ్లకు కాటుక తయారు చేయుటలోను, చెవులకు తైలాన్ని తయారుచేయుటలోనూ పేరుగాంచినది. కన్నుల కాటుకకు ప్రసిద్ధి గాంచిన లవోదికయ దేవుని దృష్టిలో గ్రుడ్డి దానిని అని ఎరుగకుండుట ఆశ్చర్యము. లవోదికయ వలె అనేక సంఘములు , వ్యక్తులు ఇలాంటి అంధకార స్థితిలోపడి తమ ఆత్మీయతను ఎరుగని స్థితిలో ఉన్నారు. ఈలవోదికయ వైద్య నైపుణ్యముచేత తనకున్న అత్యధిక ధన సంపత్తి చేతను గర్వా:ధులై చివరికి దేవుడు తనకు తనకు అవసరము లేదు అను స్థితికి దిగజారినది. దీనిలో వేలకొలది యూదులు ఉన్నారు. వీరు చాలా భాగ్యవందులు, పలుకుబడి గల వారు. అందువలన సమస్తము ఎక్కువగానే ఉండడం వలన దేవునితో పనిలేదు అన్నదట్టు ఉన్నారు.

ఇప్పుడు లవోదికయ పట్టణప్రాంతం కూలిపోయానది. కనీసం ఒక క్రైస్తవుడు కూడా అక్కడ లేదు. ఇక్కడ సిసిరో కోర్టు నిర్వహించెడివారు. జూపిటర్ అనే దేవతను ఆరాధించేవారు. చివరికి భూకంపముల ద్వారా ఆ పట్టణము విడిచిపెట్టబడినది. విడిచిపెట్టబడిన శిధిలాలలో రెండు రోమను థియేటర్లను, ఒక స్టేడియంను, నిర్మించారు.

**చరిత్ర**

పౌలు కొలస్సయులకువ్రాసిన పత్రికను గమనించినట్లయితే ప్రకటన గ్రంథములో లవోదికయను గురించి వ్రాయకముందే సుమారు 35 సంవత్సరముల నుండి అక్కడ సంఘము ఉన్నట్లు అర్థం అవుతుంది. కొలస్సీ 2:1 ప్రకారము పౌలు ఎప్పుడుకూడా లవోదికయను సందర్శించి సేవ చేసినట్టు కనబడదు. బహుశ పౌలు ఇక్కడ సంఘం కోసం ప్రార్థించి ఉండవచ్చు.ఎపఫ్రా అనునతడు కొలస్సీ,లవోదికయ స్థాపనలో ప్రయాసపడినట్లు ప్రార్థనలో వీరికొరకుపోరాడుచున్నట్లు చూడగలము. కొలస్సీ 4:12-15. కొలస్సీ లవోదికయ చాలా దగ్గరగా నున్న జంట నగరాలు వీటి మధ్య దూరము 13మైళ్లు . కాబట్టి సహోదరులు వెళ్లి వాక్య పరిచర్య చేయు అవకాశము కలదు.కొలస్సీ 4:16లో కొలస్సీయులకు వ్రాసిన పత్రికను లవోదికయ లోనూ చదివించుకొనమని పౌలు వ్రాశాడు.దీని అర్థము ఒక సంఘమునకు అవసరమైన సంగతులు మరొక సంఘమునకు కూడా అవసరమని అర్థము.

ఆమెన్ అను వాడు చెప్పు సంగతులు ఏమనగా.............................

ఆమెన్ అంటే తథాస్తు, ఔను, అలా జరుగును గాక అని అర్థము. 2కొరింథి. 1:20.దేవుని వాగ్దానములు ఎన్నయినను మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకు, క్రీస్తునందు నిశ్చయములు. అంటే స్థిరమైన, నమ్మకమైన వాస్తవముగా నెరవేరునని **అర్థము.**

**నమ్మకమైన సత్య సాక్షి..........**

యేసు క్రీస్తు నమ్మదగిన వాడు. సువార్తలలో క్రీస్తు దేవుని హృదయమును గూర్చి మానవులకు నమ్మకమైన సాక్ష్యమిచ్చిన వాడు. విశ్వాసి కూడా క్రీస్తుని గూర్చి నమ్మకంగా ఉండాలి.

**దేవుని సృష్టికి ఆదియైన వాడు.**

అనగా సర్వసృష్టికి ఆయనే కారణభూతుడు అని భావము. మొదట సృష్టింప బడిన వాడు అనికాదు.అయన అన్నింటికంటే ముందుగా ఉన్నవాడు, సర్వసృష్టికి కారణభూతుడు. (కొలస్సీ1:15,16., యోహాను 1:1-3) ఇక్కడ ఆది అను పదమునకు ఆర్కే అని ఉన్నది.అనగా క్రీస్తు అన్నింటికి మూలము, కర్త అనే భావము- సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు ఆయనే మొదటి వాడు, కడపటివాడు. (ప్రకటన 1:18., 22:13)

**తప్పు**

**ప్రకటన3:14-20 నీక్రియలను నేను ఎరుగుదును.**

సంఘము యొక్క ఆత్మీయస్థితి చాలా భయంకరముగా ఉన్నది.నులి వెచ్చని బ్రతుకు ఇది అంతరంగ శత్రువు. స్వార్థము, అంధత్వము, గర్వము ప్రభువు పనిని పాడుచేస్తాయి.దేవుని భక్తి ప్రార్థన, ధ్యానము సన్నగిల్లి అహంభావము పెరిగినది. వారి స్థితి నులి వెచ్చగా నుండుట ఆత్మీయంగా హీన స్థితిని తెలియజేస్తుంది.

**నీవు దౌర్భాగ్యుడవు.**

దౌర్భాగ్యుడు అంటే తిట్టడము కాదు. దిగజారిన ఆత్మీయ స్థితి.శరీరాను సారముగా ప్రవర్తించువాడు ధౌర్భాగ్యుడు.

**రోమా 7:22,23అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మ శాస్త్రమునందు నేను అనందించు చున్నాను గానీ వేరోక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నామనస్సు నందున్న ధర్మ శాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలోనున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. అయ్యో నేనెంత ధౌర్భాగ్యుడను. ఇట్టి మరణమునకులోనగు శరీరమునుండి నన్ను ఎవడు విడిపించును?**

**రోమా 6:12 చావునకు లోనైన మీ శరీరమునందు పాపమును ఏలనియ్యకుడి.**

**రోమా 8:13. మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసి యున్న వారే గానీ ఆత్మచేత శరీర క్రియలు చంపిన యెడల జీవించెదరు.**

(యోబు 34:15.,యిర్మియా. 12:12, మత్తయి24:22)

**రోమా 13:14. శరీరేశ్చలు నెరవేర్చుకొనుటకు శరీర విషయమై ఆలోచన చేసుకొనుడి.**

**1కొరింథి. 15:19 ఈ జీవిత కాలము మట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షణ గల వారమైన ఎడల మనుషులందరికంటే దౌర్భాగ్యులమైయుందుము.**

***దిక్కుమాలిన వాడవు.***

దేవుడు తోడు లేనివాడు . దేవునికి దూరమైన స్థితిని దిక్కుమాలిన స్థితి అంటారు. ఎవరైనా తల్లి దండ్రులు లేని వారు ఉంటే వారిని దిక్కులేని వారు అని అంటున్నాము. కానీ నిజమైన దిక్కులేనివాడు దేవునికి దూరంగా ఉన్నవాడు. దేవుడు యుగ సమాప్తి వరకు తోడుగా ఉంటానన్నాడు. భూమి మీద ఉన్న ప్రమాదాన్ని ఎరిగి పరలోకమలో స్థలాన్ని సిద్దపరిచాడు.

***యెహోషాపాతు ప్రార్థన.***

**2 దిన 20:12 మాదేవా నీవు వారికి తీర్పు తీర్చవా? మామీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్దముచేయుటకు మాకు శక్తి చాలదు, ఏమీ చేయుటకును మాకు తోచదు నీవే మాకు దిక్కు** అని ప్రార్థన చేసెను.

***దరిద్రుడవు.***

ఫిజికల్ మీనింగ్ ఏమిటంటే తినడానికి ఆహారం, కట్టుకోవడానికి వస్త్రాలు, ఉండడానికి గూడు లేని వానిని దరిద్రుడు అంటారు. ఈ దరిద్రత ఎలా కలుగుచున్నా బైబిల్ మాత్రం ఆత్మీయ వివరణను ఇస్తుంది.

**1 సముయేలు. 2:7. యెహోవాయే దరిద్రమును, ఐశ్వర్యమును కలుగ జేయువాడు.**

**సామెతలు 10:15. దరిద్రుని పేదరికము కోరిక నాశన కరము.**

**19:11 దరిద్రుడు తన స్నేహితులను పోగొట్టుకొనును.**

ఆత్మీయార్థము.

**మత్తయి . 6:19 పరలోకంలో ధనము కూర్చుకొనుడి**

**సామెతలు. 14:24. జ్ఞానుల ఐశ్వర్యము వారికి భూషణము.**

**యెషయ. 33:6. యెహోవా భయము వారికి ఐశ్వర్యము.**

**1కొరింథి. 1:6. ఇహమందు ధనవంతులైన వారు గర్విష్టులు కాక అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవునియందు నమ్మిక యుంచుడి.**

***గ్రుడ్డివాడవు.***

వీరికి బాహ్యంగా మంచి నేత్రములున్నవిగానీ ఆత్మీయంగా గ్రుడ్డివారు. ఆత్మీయమైన గ్రుడ్డి తనములు

- 1. క్రీస్తుని అంగీకరించని గ్రుడ్డితనము. -2కొరింథి. 4:4
- 2. వేషధారణ అనే గ్రుడ్డితనము. - మత్తయి. 23:17-26
- 3. బ్రతుకు సరిలేరి గ్రుడ్డితనము- 2పేతురు 1:5-9
- 4. ప్రేమలేని గ్రుడ్డితనము-1యోహాను 2:11

వీరు విశ్వాసులైయుండియూ గ్రుడ్డివారు అయినను వీరు తన గ్రుడ్డితనమును గుర్తించలేని స్థితిలోఉన్నారు. ఇది చాలా ఘోరమైనది. యెహాను. 9:40,41

***దిగంబరుడవు.***

వస్త్రములేని స్థితి. వీరికి బాహ్యమైన వస్త్రాలు ఎక్కువగా ఉన్నవిగానీ ఆత్మీయ వస్త్రాలు లేవు.

ఆత్మీయ వస్త్రాలు కొన్ని ఉన్నాయి.

- 1. దీనమనస్సు..........1పేతురు. 5:5
- 2. పరిశుద్దత,నీతి.............ప్రకటన 19:8.
- 3. న్యాయప్రవర్తన..........యోబు. 29:14

- 4.సాత్వీకము,ప్రేమ.......కొలస్సీ 3:12,14.

పై వస్త్రాలు లేకపోవడం చాలా బాధాకరము.

**ప్రకటన 3:.18వ.నీవు ధనవృద్ధి చేసికొనునట్టు అగ్నిలో పుటము వేయబడిన బంగారము నాయొద్ద కొనుము.**

పుటము వేయబడిన బంగారము అంటూ కల్తీలేని బంగారము . ఇది అలంకారముగా చెప్పబడినది.

- 1.విశ్వాసమునకు గుర్తు. 1పేతురు. 1:7.
- 2.వాక్యమునకు గుర్తు. కీర్తన 19:9,10.,119:72

ఈ సంఘము విశ్వాసములోనూ, వాక్యానుసారమైన జీవితములోను వెనుకబడి యున్నది. కాబట్టి ఆత్మీయంగా అభివృద్ధి చెందాలని దేవుని ప్రోత్సాహము.

3:18. నీ దిశమొల సిగ్గు కనబడకుండునట్టు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను.

నీతి పరిశుద్ధత అను వస్త్రాలు ప్రభువు తన వద్దకొనమంటున్నాడు అవి లోకంలో కోట్లు ఖర్చు చేసినా దొరికేవి కావు. అవి దేవుని దగ్గర మాత్రమే ఉండేవి. అవి అడిగితే ఇస్తాడు.

కన్నులకు కాటుక తయారు చేయుటకు ఆ ప్రాంతము ప్రసిద్ధి చెందినదే గానీ ఆత్మీయ నేత్రాలకు కలిగిన గ్రుడ్డి తనాన్ని తొలగించుటకు వారియొద్ద కాటుక పని చేయదు. వారు ఆత్మీయ దృష్టికి వ్యాది కలిగియున్నారు.

సంపాదన అంతా ఇచ్చి బుద్ధి తెచ్చుకోమంటున్నాడు.

అంటే మనవుని సంపాదన దేవుడిచ్చు బుద్ధికి సాటిరాదు. మనిషి బ్రతకాలంటే ధనము కారణము కానేకాదు. బుద్ధి అనేది దేవుడిచ్చేది. బుద్ధి అంటే దేవుని తెలుసుకొని ,దేవునికోసం బ్రతకడం.బుద్ధికలిగిన కన్యకలు దేవునికోసం ఎదురు చూశారు. బుద్ధిలేని కన్యకలు నిర్లక్ష్యం చేశారు. దేవుని భాషలో అంలే దైవ భయము. బుద్ధి జ్ఞాన సర్వసంపదలు క్రీస్తునందు గుప్తమైయున్నవి.

**ప్రకటన 3:19వ. నేను ప్రేమించు వారిని గద్దించి శిక్షించుచున్నాను. ఆసక్తి కలిగి మారు మనసు పొందుము.**

దేవుడు ప్రేమాస్వరూపి. ఆయనలో ద్వేషములేదు.దేవుడు గద్దించేది మన మేలు కోసమే.

**సామెతలు 13:24కుమారుని ప్రేమించువాడు వానిని శిక్షించును.**

20వ. తలుపు తెరుచుట అంటే లోక జ్ఞానముతో, అపవిత్రమైన తలంపులతో, పనికిరాని చెత్తతో పేడుకుపోయిన మానవ హృదయం కుళ్లిపోయి మూసుకుపోయింది. అందుకే యిర్మీయా గ్రంథములో హృదయం అన్నింటికంటే మోసకరమైనది అని వ్రాయించాడు దేవుడు. ఇప్పుడు ఈ భయంకర హృదయం తెరువ బడాలి.

మానవ దేహము దేవుని ఆలయము. పరిశుద్ధాత్మకు నిలయము. అయితే ఆ ఆలయమైన హృదయము దెయ్యానికి నివాస స్థానమయినది. దేవుని మందిరమయిన హృదయాన్ని దెయ్యం ఆక్రమించి పవిత్రమైన ఈ స్థానాన్ని అపవిత్రమైన వాటితో నింపాడు అపవాది.

**మార్కు. 7:21. లోపలినుండి అనగా మనుషుల హృదయంలోనుండి దురాలోచనలు, దొంగతనములును,జారత్వములును,నరహత్యలును, వ్యభిచారములును,లోభములును, చెడుతనములును,కృత్రిమములును, కామవికారములును మత్సరములును,దేవదూషణయూ, అహంబావమును, అవివేకమును వచ్చును, ఈ చెడ్డవన్నియు లోపల నుండి(హృదయంలోనుండి)బయలు వెళ్లి మనిషిని అపవిత్ర పరుచును.**

దేవుడు పరిశుద్ద స్థలములలో నివశించువాడు. అపవిత్రమైన మానవ హృదయంలో ఎలా నివశిస్తాడు? అందుకే హృదయం యొక్క తలుపు తెరిస్తే లోపలికి వచ్చి దెయ్యాన్ని తరిమేసి తండ్రి, తాను నివాసం చేస్తాను అని పిలుపునిస్తున్నాడు. (20వ)భోజనము చేయుదము. అను మాట చాలా అర్థవంతమైన, విశాలమైన పదము.

గ్రీకులు ప్రతిరోజు మూడు సార్లు భోజనము చేస్తారు.

ఉదయం అల్పాహారము.(బ్రేక్‌ఫాస్ట్) దీనిని గ్రీకు భాషలో అక్రటస్మా అంటారు. అంటే కొంచెం మాత్రమే తింటారు. మద్యహ్నము. పనిచేయు స్థలమునందు కొద్దిపాటి భోజనము భుజిస్తారు. దీనిని గ్రీకులో అరిస్టాన్ అనిఅంటారు. రాత్రి భోజనము కడుపునిండా తింటారు. దీనిని అందరూ కూర్చుని, నిదానంగా ముచ్చటలాడుచూ, సమయము తీసుకొని భోజనం చేస్తారు. ఇక్కడ వాడిన గ్రీకు మాట డయ్యప్నాన్ అనే మాట. ప్రభువు మనతో సమృద్ధిగా, సంపూర్ణముగా, ఆనందముతో సహవాసం చేయుటను ఈ వాక్యము చూచిస్తుంది.

**జయించు వారు**

లోకమును జయించిన వారు. అపవాదిని జయించిన వారు, శరీరమును జయించినవారు. భూమిమీద దేవునికి విరోధమైన వాటిని పూర్తిగా జయించిన వారికి దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. దేవుని నమ్ముకున్నవారు జయించిన వారు కాదు. దేవుని కోసం బ్రతికిన వారు జయించిన వారు. దేవుని ప్రేమించినవారు. దేవుని ఆజ్ఞకులోబడి జీవించిన వారు బహుమతులు పొందుతారు.

## నాలుగు జీవుల సారాంశము

ప్రకటన గ్రంథము- ఏడు ముద్రలలో ఉన్న నాలుగు ముద్రల రహస్యములు

**మొదటి ముద్ర విప్పుట వలన కలుగు ఫలితము:** ( ప్రకటన 6:1,2)

ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అను ఉరుమువంటి స్వరముతో చెప్పుట వింటిని. ఉరుమువంటి స్వరముతో పలుకు జీవి సింహము

**ప్రకటన 6:2 మరియునేను చూడగా ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను.దానిమీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండియుండెను. అతనికి ఒక కిరీటమియ్యబడెను. అతడు జయించుచు జయశాలిగా బయలుదేరెను.**

పైన వ్రాయబడిన వాక్యములో తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి యేసుక్రీస్తు అని గుఱ్ఱము సువార్త కు చూచన అని చాలా మంది యేసుక్రీస్తు అని చెపుతుంటారు. కారణము తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్నాడు కాబట్టి.తెలుపు పరిశుద్దతకు గుర్తు కాబట్టి. వాక్యము అలంకార రూపములో వ్రాయబడియున్నది. ఇక్కడ పోలికలే కాదు పరిస్తితినికూడా గమనించాలి. మొదటి నుండి దేవుని ప్రజలను మోసం చేయడం అపవాదికి అలవాటు. ఈ విషయాన్ని మరచిపోకూడదు.

**ఈ వ్యక్తి క్రీస్తు విరోధి అనడానికి చాలా విషయాలు ఉన్నాయి.**

● తెలుగు క్రొత్త తర్జుమాలో ముద్రలు విప్పుచున్న క్రీస్తును గురించి 'ఆయన'అని గౌరవ పదము వాడబడినది. (6:1,3,5,7,9,12 వచనాలు గమనించండి)

● ఇక్కడ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తిని గూర్చి ఒకడు,ఇతడు,అతనికి అనే పదములు ఉపయోగించ బడ్డాయి.(2,4,5,8 వచనాలు గమనించండి)

గ్రంథములు విప్పుచున్న వ్యక్తి క్రీస్తు,

రమ్ము అని ఉరుము వంటి శబ్దముతో పిలుస్తున్నది సింహము అనే మొదటి జీవి. పిలువగా వచ్చినవాడు మూడవవ్యక్తి అని అర్థము చేసుకోవాలి. ముద్రము విప్పుచున్న క్రీస్తు వెళ్లి ఆ గుఱ్ఱము మీద ఎక్కి వచ్చినట్లు వ్రాయబడలేదు. అలా సాధ్యం కాదని గ్రహించాలి. కాబట్టి ఈ తెల్లని గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి **క్రీస్తు కాదు.**

● యేసు క్రీస్తు దానియేలు 70వ వారమైన ఏడు సం॥ల కాలములో ఆఖరులో శ్రమలు ముగిచిన తరువాత రావడం జరుగుతుంది. (మత్తయి 24:29-31)

కానీ ఇతడయితే ఏడు సంవత్సరముల శ్రమల కాలమున ఆరంభ సమయమున

వచ్చినట్లు ఇక్కడ ఉన్నది. కాబట్టి ఇతడు క్రీస్తు విరోధియే గానీ క్రీస్తు కాదు.

● ప్రకటన గ్రంథములో యేసు క్రీస్తు సంపూర్ణవిజయమునకు సూచనగా అనేక కిరీటములున్నాయి. (ప్రకటన 19:12లో ఉన్న కిరీటములులు శిరస్సున ధరించునవి అని అర్థం వచ్చుచున్నది.)కానీ ప్రకటన 6:2 లో ఉన్న వ్యక్తికి

ఒక కిరీటమే కనబడుచున్నది. ఇక్కడ ఇతనికి ఇవ్వబడిన కిరీటమునకు వ ం ా ల భ ా ష లో పుష్పము అని అర్థము వచ్చుచున్నది. అది మనుష్యుల చేత ఇవ్వబడినదని అర్థం అవుతుంది. కనుక **ఇతడు క్రీస్తు విరోధి.**

*నోట్ : క్రీస్తు విరోధి అనే పదం స్తానములో అనేక మంది బోధకులు అంత్యక్రీస్తు అని అంటున్నారు. ఈ పదము బైబిల్‌లో లేదు. దయచేసి 'అంత్యక్రీస్తు అనే పదమును వాడకండి. క్రీస్తు విరోధి అనే పదము వాడండి.*

● ఇక్కడ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి చేతిలో విల్లు కనబడుచున్నది. అ ం ు ు తే యేసుక్రీస్తు విల్లు పట్టుకున్నట్టు క్రొత్త నిబంధనలో ఎక్కడా వ్రాయబడలేదు.

(ప్రకటన 19:15లో నోటనుండి రెండంచుల ఖడ్గము బయలు వెడలుచున్నది. అని (వ్రాయబడియున్నది) ఈ వ్యత్యాసమును బట్టి ప్రకటన 6:2 లో ఉన్నవాడు క్రీస్తు కాదు ఖచ్చితంగా క్రీస్తు విరోధియే అని తేటగా అర్థమవుతున్నది.)

## కొన్ని ప్రశ్నలు.

1. ఇతడు తెల్లని గుఱ్ఱము మీద వచ్చినట్టు ఉన్నది. తెలుపు సమాధానమునకు గుర్తు కదా? అనే ప్రశ్న ఉద్భవిస్తుంది కదా?

**జవాబు: 2 కొరింథి. 11:14.**

**2 కొరింథి 11: 13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**2 తిమోతి 4:1, 2. అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

అపవాది వేషం వేసుకుంటున్నాడే గానీ నిజంగా వెలుగు కాదు. అలాగే సాతాను అనుచరులు నీతి పరిచారకుల వేషం వేసుకుంటున్నారే గానీ నిజంగా నీతి పరిచారకులు కాదు. ఇది మోసం అని అర్థము అవుతున్నది. అలాగే ఇక్కడ క్రీస్తు విరోధి క్రీస్తు వలే నటిస్తూ మోసం చేయడానికి తెల్ల గుఱ్ఱము మీద వస్తున్నాడు.

***ఎలాంటి మోసం:***

ఇతను మొదట సమాధానమును కాంక్షించేవాడుగా, నీతి మంతుడిగా కనబడడానికి కారణము

మత్తయి 24:4,5 వచనాలలో క్రీస్తు చెప్పిన మోసగాళ్లలో ఒకడు ఇతడే నని గ్రహించాలి. క్రీస్తునని మోసగించే వారిలో ఇతడు ముఖ్యుడు.

దానియేలు 8:23. క్రూర ముఖము గలవాడును, యుక్తి గలవాడునై యుండి,

ఉపాయము తెలిసికొను ఒకరాజు పుట్టును.

**తెల్లని గుఱ్ఱము మీద వచ్చుటయే మోసం చేయడానికి ఉపాయము.**

దీనిని గురించి యేసుక్రీస్తు ముందే చెప్పారు.

**యోహాను 5:43. నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను, మీరు నన్ను అంగీకరించరు, మరియొకడు తన నామమున వచ్చిన యెడల వానిని అంగీకరింతురు.**

యేసుక్రీస్తు పైన చెప్పినట్లుగానే అతను చేస్తున్న మోసాన్ని బట్టి అతనే మెస్సీయ అని ప్రజలు నమ్ముతారు..దానియేలు9:27 లో ఉన్న రాజు ఇతనే. దీని ప్రకారము వారమునకు నిబంధన చేసుకొందురనే మాట ప్రకారము ఏడు సంవత్సరములు నిబంధన చేసుకుంటారు. ఇది దేవుని ఆత్మ నియమించని నిబంధన యెషయ30:1, మరియు మరణముతో నిబంధన యెషయ 28:15, తెల్లని గుఱ్ఱమును గురించిన భావము ఇదే.

దానియేలు 7:25 ప్రకారము మూడున్నర సం॥ములు మాత్రమే ఇతని పాలనలో

ఉండి తరువాత దానియేలు 9:27 ప్రకారము హేయమైన వస్తువును, లేదా విగ్రహాన్ని తెచ్చి దేవాలయంలో పరిశుద్ధ స్థలములో ఉంచుతాడు. పూజించమని వత్తిడి తెస్తాడు. అప్పటి వరకు ఇతనే మెస్సీయ అని నమ్మిన ఇశ్రాయేలీయులు ఇప్పుడు ఈతని మోసమును గ్రహిస్తారు.ఇదే తెల్లని గుఱ్ఱమును గురించిన భావము.

- ఇతనికి కిరీటము ఇవ్వబడినట్లు వ్రాయబడియున్నది. కిరీటము అధికారమును చూపించుచున్నది.ప్రకటన17:12,13లో ఉన్నట్లు రోమాకు సంబంధించిన పదిమంది రాజులు ఇతనికి అధికారమును ఇస్తారు. ఇదే కిరీటము యొక్క భావము.
- ఇతనికి ఇవ్వబడిన విల్లు ఇవ్వబడినట్లు వ్రాయబడియున్నది.

విల్లు ఉన్నది కానీ , బాణములు లేవు. ఇదీ మోసమే.

**రెండవ ముద్ర విప్పినప్పుడు కలుగు ఫలితములు:**

**ప్రకటన 6:4. ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని రెండవ జీవి (అనగా దూడ వంటి జీవి చెప్పెను.) అప్పుడు ఎర్రనిదైన వేరొక గుఱ్ఱము బయలుదేరెను.**

ఎరుపు అపాయమునకు గుర్తు. ఘట సర్పము , వేశ్య కూర్చున్న మృగము యొక్క రంగు కూడా ఎరుపు రంగే. (ప్రకటన 12:3.,17:3) అంటే దీని అర్థము ఏమిటి? ఆ దినములు అపాయకరముగా ఉంటాయి. ఎరుపు అనేది రక్తపాతమునకు చూచన. గమనించినట్లయితే మొదటి గుఱ్ఱము కాలంలో ఉన్న శాంతి భద్రతలు రెండవ గుఱ్ఱము కాలంలో రక్త పాతమునకు దారి తీస్తాయి. అశాంతి, అలజడి,రక్కపాతము ఈ కాలంలో సాధారణముగా మారిపోతాయి.

4 వ. మనుషులు ఒకనినొకడు చంపుకొనునట్లు,భూలోకములో శాంతి సమాధానములు లేకుండా చేయుటకు ఆ గుఱ్ఱము మీద కూర్చున్న వానికి అధికారము ఇవ్వబడెను.

ఇది మన ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినదే. (మత్తయి. 24:6,7) గుఱ్ఱము మీద కూర్చున్న వానికి ఖడ్గము ఇవ్వబడినది. ఇది యుద్దానికి చూచన. అనగా ఈ కాలములో యుద్ధములు అధికముగా జరుగుతాయి. ఇవన్నీ ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయి. క్రీస్తు విరోధి భూమి మీద సమాధానము లేకుండా చేయుటకు పంపబడినవాడు. (దానియేలు8:23-25)

***మూడవ ముద్రను విప్పినప్పుడు కలుగు ఫలితములు***

**ప్రకటన 6:5 ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని మూడవ జీవి (అనగా మనుష్యుని ముఖము గల జీవి) పిలిచెను. అప్పుడు నల్లని గుఱ్ఱము కనబడెను, దానిమీద ఒకడు త్రాసు పట్టుకొని కూర్చుండియుండెను.**

నలుపు రంగు కరువు కాటకాలకు గుర్తు.ఈ కాలములో భయంకరమైన కరువు సంభవిస్తుంది అనడానికి ఈ గుఱ్ఱముచూచనగా కనిపిస్తుంది. దేవుని వాక్యము కరువును గురించి చెప్పినది. ఖడ్గముతో చనిపోయేవారు వెంటనే కొంత బాధతో చనిపోతారు. కరువుతో చనిపోయేవారు ఆహారము లేక, రోజుల తరబడి నరాలు ఎండిపోతూ, ఆకలితో అలమటిస్తూ చనిపోతారు. గమనించండి.

**విలాప వాక్యములు. 5:10. మహా క్షామము వలన మా చర్మము పొయ్యి వలె నలుపెక్కెను.**

**విలాప వాక్యములు. 5:10క్షామ హతులు భూ ఫలములు లేక క్షీణించి పోయెదరు.ఖడ్గ హతులు క్షామ హతుల కన్నా భాగ్యవంతులు.**

వ్యవసాయం లేక వ్యవసాయం చేసే రైతులు లేక కరువు వస్తుంది. రియల్ ఎస్టేట్ బిజినెస్ దీనికి 100శాతము కారణం

అవుతుంది. పంటలు పండే భూములను వ్యాపారం నిమిత్తం రియల్ ఎస్టేట్ ముసుగులో నాశనం చేస్తారు. కరువురాక ఏమి వస్తుంది. యుద్దములకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. యుద్ధములలో వాడే విషపదార్ధాల వలన భూములు విషపూరితం అయిపోయి పంటలు పండవు, ఫలితంగా ఆహార కొరత ఏర్పడుతుంది.యుద్ధములు ప్రపంచమంతా జరుగుతాయి, కనుక కరువు కూడా ప్రపంచమంతా వస్తుంది.

ఈ గుఱ్ఱము మీద కూర్చున్న వ్యక్తి చేతిలో త్రాసు ఉన్నది. అంటే ఆహారము దొరకక తూనికల ప్రకారం తక్కువ ఆహారము ఎక్కువ ధరలకు అమ్ముతారని దీని భావము.(యెహెజ్కేలు. 4: 9,10, లేవి. 26:26 గమనించండి)

***నాలుగవ ముద్ర విప్పినప్పుడు కలుగు ఫలితములు.***

> **ప్రకటన 6:7,8.ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడు రమ్ము అని నాలుగవ జీవి (పక్షిరాజు వంటి )చెప్పుట వింటిని.అప్పుడు నేను చూడగా ఇదిగో పాండుర వర్ణము గల గుఱ్ఱము కనబడెను.దానిమీద కూర్చున్న వాని పేరు మృత్యువు.మృతుల లోకము వానిని వెంబడించెను.**

పాండుర వర్ణము నీరస స్థితికి, రక్త క్షీణతకు గుర్తు. ఈ పాలిపోయిన రంగు జీవములేనిది అని అర్థం ఇచ్చుచున్నది. ఇది శవానికి గుర్తు. యుద్దానంతరం జబ్బులు,తెగుళ్లు, అంటువ్యాదులు, కరువులు వస్తాయి.

పాత నిబంధన గ్రంథములో అవిధేయులయిన వారికి నాలుగు రకాల శిక్షలు దేవుడు విధించాడు

1.కరువు 2.ఖడ్గము 3.తెగులు 4.మృగములు

> యిర్మియా. 15:2,3. యెహోవా ఇలాగు సెలవిచ్చుచున్నాడు.చావునకు నియమించబడినవారు చావునకును,ఖడ్గమునకు నియమించబడినవారు ఖడ్గమునకును, క్షామమునకు నియమించబడినవారు క్షామమునకును,చెరకు నియమించబడినవారు చెరకును పోవలెను.
>
> 3 వచనం. యెహోవా వాక్కు ఇదే చంపుటకు ఖడ్గము, చీల్చుటకు కుక్కలు, తినివేయుటకు,నాశనము చేయుటకు ఆకాశపక్షులు,భూమృగములు అను ఈ నాలుగు బాధలు వారికి నియమించియున్నాను.
>
> (యెహెజ్కేలు 11:12 గమనించండి)

కాబట్టి ఈ కాలములో కరువుతో పాటు తెగుళ్లు, మరణములు , వినాశనము సంభవించును. పాండుర వర్ణము తెగులునకు, మరణమునకు గుర్తు.

# ప్రకటన గ్రంధం 14లో స్త్రీ సాంగత్యం వలన అపవిత్రులు కానివారు ఎవరు ?

**ప్రకటన 14:1-5 మరియు నేను చూడగా, ఇదిగో, ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడియుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్లయందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగు వేలమంది ఆయనతోకూడ నుండి మరియు విస్తారమైన జలముల ధ్వనితోను, గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకములో నుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణెలు వాయించుచున్న వైణికుల నాదము పోలియున్నది. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములోనుండి కొనబడిన ఆ నూటనలువది నాలుగువేల మంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు. వీరు స్త్రీసాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీసాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు. వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు. వీరు అనింద్యులు.**

పైన వ్రాయబడిన వాక్యభాగం ఈనాడు క్రైస్తవ సంఘాలలో అధిక చర్చాంశనీయ అంశంగా మారినది. కొన్ని సంఘాలవారు ఈ వాక్యం తమకు మాత్రం సంబంధించినదని, కొందరు స్త్రీ సాంగత్యం అనేది ఉండకూడదని వివాహాలు మానేసి సేవచేస్తూ ఈ గ్రూపు తమదేనని ప్రచారం చేసుకుంటున్నారు. స్త్రీ సాంగత్యం పాపమైతే వివాహాన్ని పవిత్రంగా భావించిన దేవుడు బైబిల్లో వ్రాయించిన ఈ మాటల అర్థం ఏమిటి?

**హెబ్రీ 13:4. వివాహం అన్ని విషయాలలో ఘనమైనది. పాన్పు నిష్కళంకమైనది.**

దేవుడు పవిత్రంగా భావించిన దేవుని ఆజ్ఞను అపవిత్రంగా మార్చి తమకు అనుకూలంగా బోధను మార్చుకుని దేవుని ఆజ్ఞను దిక్కరిస్తూ ఉన్న క్రైస్తవులు కూడా ఉన్నారు.

**1తిమోతి 4:1, 2, 3. అయితే కడవరిదినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. అబద్ధికులు వాతవేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేదించుచు, సత్యవిషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు.**

**కీర్తన 51:5. నేను పాపంలో పుట్టాను అని దావీదు వ్రాయడంలో అంతరార్థం తల్లిదండ్రుల కలయిక పాపం అనికాదు. లోకంలో పాపం ఉన్నపుడు నేను పుట్టాను అంటున్నాడు. "పాపముతో" అనే మాటకు, "పాపంలో" అనే మాటకు ఎంత వ్యత్యాసం ఉన్నదో ఆలోచించంచాలి.**

**రోమా 5:12. ఇట్లుండగా ఒక మనుష్యు ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపముచేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను.**

స్త్రీ సాంగత్యం అనే మాటకు వ్యభిచారము అని అర్థాన్ని వక్రీకరించి, బోధించే బోధకులు కూడా సమాజంలో బయలుదేరారు. దీని అర్థం తెలుసుకోవాలంటే వ్యభిచారం అనే మాటకు అక్షరార్థము, ఆత్మీయార్థం ఆలోచించాలి.

వ్యభిచారము అక్షరార్థం

నిర్గమ 20:14. వ్యభిచరింపకూడదు.

మోషే ధర్మశాస్త్రంలో ఇది దేవుడిచ్చిన ఆజ్ఞ వ్యభిచారం క్షమించరాని పాపంగా పరిగణించబడినది.

**లేవి. 20:10. పరుని భార్యతో వ్యభిచరించినవానికి, అనగాతన పొరుగు వాని భార్యతో వ్యభిచరించిన వానికిని**

**ఆ వ్యభిచారిణికిని మరణశిక్ష విధింపవలెను.**

**21:9. యాజకుని కుమార్తె జారత్వమువలన తన్ను అపవిత్రపరచుకొనిన యెడల ఆమె తన తండ్రిని అపవిత్ర పరచునది. అగ్నితో ఆమెను దహింపవలెను.**

**యిర్మియా 7:9. ఇదేమి, జారచోర క్రియలను, నరహత్యను చేయుచు. . .**

**మత్తయి 5:27-30. వ్యభిచారము చేయవద్దని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునది ఏమనగా ఒక స్త్రీని మోహపుచూపుతో చూచు, ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును. నీ కుడికన్ను నిన్ను అభ్యంతరపరచిన యెడల దాని పెరికి నీయొద్ద నుండి పారవేయుము, నీ దేహమంతయు నరకంలో పడవేయబడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరముగదా! నీ కుడిచెయ్యి నిన్నభ్యంతరపరచిన యెడల దాని నరికి నీయొద్ద నుండి పారవేయుము; నీ దేహమంతయు నరకంలో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా!**

**మత్తయి. 15:19. దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవదూషణలు, హృదయములో నుండియే వచ్చును.**

**అపో॥ కా॥ 15:20. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపినదానిని, రక్తమును విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసిపంపవలెనని నా అభిప్రాయం.**

**1 కొరింధి 5:1. మీలో జారత్వము వున్నదని వదంతికలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైన జరుగదు.**

**1 కొరింధి 6:9. అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధికులనైనను, వ్యభిచారులైనను, ఆడంగితనముగలవారైనను, పురుష సంయోగులైనను.. .**

**గలతి 5:19-21. శరీరకార్యములు స్పష్టమైయున్నవి. ఆవేదనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, ఇమితములు, అసూక్ష్మీలు, మత్తతలు అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి** వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టంగా చెప్పుచున్నాను.

**హెబ్రీ 13:4. వివాహము అన్ని విషయములలో ఘనమైనది.**

**పానుపు నిష్కల్మషమైనదిగాను ఉండవలెను.**

**2 పేతురు 2:14. వ్యభిచారిణిని చూచి ఆశించుచు, పాపము మానలేని కన్నులు గలవారును. అస్థిరులైనవారి మనస్సులను మరలుకొల్పుచు లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయముగలవారును శాపగ్రస్తులైయుండి . . .**

**వ్యభిచారము - ఆత్మీయార్థం**

బైబిల్ "యాంత్రోమార్ధిజం" విధానంలో వ్రాయబడినది. అలంకార రూపంలో వ్రాయబడినది. ఇదిగో లోకపాపములు మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని వ్రాయబడియున్నది. అంటే యేసు గొర్రెపిల్లకాదు, గొర్రెపిల్లవంటి స్వభావం కలిగినవాడు. సాతానుడు ఘటసర్పంతో పోల్చబడ్డాడు అయితే సర్పంలాగా కుయుక్తి గలవాడని అర్థం.

**యెషయ 23:17. డెబ్బది సంవత్సరముల అంతమున యెహోవా తూరును దర్శించును. అది వేశ్య జీతమునకు మరల ఊమి మీదనున్న సమస్తలోకరాజ్యములలో వ్యభిచారము చేయును.**

**ప్రకటన 17:1-8. ఆ యేడు పాత్రలు పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడువచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తార జలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పునీకు కనపరచెదును. భూరాజులు ఆమెతో వ్యభిచారంచేసి, భూనివాసులు ఆమె వ్యభిచారమద్యములో మత్తులైరి. అప్పుడతడు ఆత్మవశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడుతలలును, పది**

**కొమ్ములును గల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని. ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను, రత్నములతోను, ముత్యములతో అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యములతోను, తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్రకార్యములతోను నిండిన యొక సువర్ణపాత్రను, తనచేత పట్టుకొని యుండెను. దాని నొసట దానిపేరు ఈలాగు వ్రాయబడి యుండెను. మర్మము, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైన వాటికిని తల్లియైన మహాబబులోను . . .** (ఆ వచనాలు గమనించండి).

**అర్థం:**

**(18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహాపట్టణమే.**

**లేవి 20:5. మీదేశ ప్రజల వాని చంపక చూచి చూడనట్లు తమ కన్నులు మూసుకొనిన యెడల నేను వానికిని, వాని కుటుంబమునకు విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వానితరిమి వ్యభిచారము చేయువారినందరిని ప్రజలలో నుండి కొట్టివేతును.**

**యెషయా 1:21. అయ్యో నమ్మకమైన నగరం వేశ్య ఆయెనే; అది న్యాయముతో నిండియుండెను. నీతి దానితో నివసించెను. ఇప్పుడైతే నరహంతకులు వానిలో కాపురమున్నారు.**

**యిర్మియా 2:20. పూర్వకాలంనుండి నేను నీ కాడికి విరుగగొట్టి నీబంధకములను తెంపివేసితిని. నేను సేవచేయనని చెప్పుచున్నావు. ఎత్తయిన ప్రతికొండమీదను పచ్చని ప్రతిచెట్టు క్రిందను వేశ్యవలె క్రీడించుచున్నావు.**

**యిర్మియా 3:1, 2 . . . . . . . . . నీ వ్యభిచారముల చేతను, నేదుష్కార్యముల చేతను నీవు దేశమును అపవిత్రపరచుచున్నావు.**

**యాకోబు 4:4. వ్యభిచారిణులారా, యీ లోక స్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును.**

**ప్రకటన 2:22. ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సుపొందితేనే గాని వారిని బహుశ్రమలపాలు చేతును.**

**ప్రకటన 14:4. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులకానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారనైయుండి గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో, అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును, ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.**

**ప్రకటన 17:2. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు** ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి.

## ప్రకటన గ్రంధంలో నలుగురు స్త్రీలు

ప్రకటన గ్రంథమును పరిశీలించి ధ్యానించినపుడు నలుగురు స్త్రీలు ఈ గ్రంథములో కన్పిస్తారు. వారు

**1) యెజబేలు (సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన):**

ప్రకటన 2: 20–23. అయినను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది, ఏమనగా తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబేలను స్త్రీని నీవుండనిచ్చుచున్నావు, జారత్వముచేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు, వానిని మోసపరచుచున్నది. మాకు మనస్సు పొదుటకు నేను దానికి సమయమిచ్చితినిగాని అది తన జారత్వము విడిచిపెట్టి మారు మనస్సు పొందనొల్లదు. ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడా వ్యభిచరించువారు దాని క్రియల విషయమై మారు మనస్సు పొందితేనేగాని, వారిని బహు శ్రమలపాలు చేతును. దాని పిల్లలను, నిశ్చయముగా చంపెదను, అందువలన అంతరాంద్రియములను, హృదయములను పరీక్షించువాడను, నేనే అని సంఘములన్నియు తెలిసికొనును మరియు మీలో ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను.

**2) సూర్యుని ధరించిన స్త్రీ (ఇశ్రాయేలు జనాంగమునకు గుర్తు, శిశువు క్రీస్తుకు సూచన):**

ప్రకటన 12: 1-4. ఇప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పన్నెండు నక్షత్రముల కిరీటముండెను. ఆమె గర్భిణియై ప్రసవవేదనపడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను. అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహా ఘటసర్పము దానికి ఏడు తలలును, పది కొమ్ములును ఉండెను. దాని తల మీద ఏడు కిరీటములుండెను. దానితోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగమునీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను.

**3) వేశ్య (తప్పుడు మతానికి గుర్తు):**

ప్రకటన 17: 1-8. ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను. నీవిక్కడికి రమ్ము, విస్తారజలముల మీద కూర్చున్న మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనపరచెదను. భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి, భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి, అప్పుడతడు ఆత్మవశు డనైనన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును, పదికొమ్ములునుగల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొకస్త్రీని చూచితిని, ఆ స్త్రీ ధూమ్రరక్తవర్ణముగల వస్త్రము ధరించుకొని, బంగారముతోను రత్నములతోను, ముత్యములతోను, అలంకరింపబడినదై ఏహ్యమై కార్యములతోను తాను చేయుచున్న వ్యభిచారసంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణ పాత్రను తన చేత పట్టుకొనియుండెను. మర్మయ, వేశ్యలకును, భూమిలోని ఏహ్యమైనవాటికిని తల్లియైన మహా బబులోను . . . (ఆ వచనాలు గమనించండి.

(18వ) మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజులనేలు ఆ మహా పట్టణమే.

**4) పెండ్లికుమార్తె (దేవుని సంఘమునకు గుర్తు):**

ప్రకటన 19: 6. అప్పుడు గొప్ప జనసమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొకస్వరము సర్వాధికారియు ప్రభునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి.

ప్రకటన 21:2. మరియు నేను నూతనమై యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.

**స్త్రీ సాంగత్యం అంటే?**

**యెహెజ్కేలు 23:8. మరియు ఐగుప్తులో నేర్చుకొనిన జారత్వమును ఇది మానకయుండెను. అచ్చటనే దాని యౌవనమందే పురుషులు దానితో శయనించిరి. దాని చనులను ఆలింగనము చేసిరి, కాముకులై దానితో విశేషముగా వ్యభిచారము చేసిరి.**

**(3వ) వీరు ఐగుప్తుదేశములో జారత్వము చేసిరి. యౌవన కాలమందే జారత్వము చేయుచువచ్చిరి. అక్కడ వారికి ఆలింగనమాయెను. అక్కడ వారి కన్యకాలపు చనులను పురుషులు నలిపిరి.**

**(19వ) మరియు యౌవన దినములయందు ఐగుప్తుదేశములో తాను జరిగించిన వ్యభిచారము మనస్సునకు తెచ్చుకొని అది మరి ఎక్కువగా వ్యభిచారము చేయుచూ వచ్చెను.**

**(27వ) ఐగుప్తును నీవిక కోరకయు, అచ్చట నీవు చేసిన వ్యభిచారమిక మనస్సునకు తెచ్చుకొనకయునుండునట్లు ఐగుప్తుదేశమందుండి నీవు చేసిన వ్యభిచారమును దుష్కార్యమును నీలోనుండకుండ ఈలాగున మన్పించెదను.**

పైన వ్రాయబడియున్న మాట ఆత్మీయ వ్యభిచారాన్ని మాత్రమే అర్థాన్ని ఇస్తున్నది గాని, శారీరకమైన వ్యభిచారమును గురించి కాదు అని ఇక్కడ అర్థం చేసుకోవాలి. ఆ మాట అర్థం గమనించండి.

ఐగుప్తు వ్యభిచారం

నిర్గమ 32:4. అతడు వారియొద్ద వాటిని తీసుకొని పొగరుతో రూపమును ఏర్పరచి దానిని పోతపోసిన దూడగా చేసెను. అప్పుడు వారు ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశమునుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదేఅనిరి.

ప్రకటన 14:3, 4. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల ఎదుటను, పెద్దల యెదుటను, ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములో నుండి కొనబడిన ఆ మాట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరు నా కీర్తన నేర్చుకొనజాలరు. వీరు స్త్రీ సాంగత్యమున, అపవిత్రులు కాని వారునూ, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికిపోవునో, అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుషులలో నుండి కొనబడిన వారు.

పై వచనాన్ని బైబిల్‌లో వ్రాయబడియున్న ఆధారాలతో గమనిస్తే అసలు అర్థం బోధపడుతుంది.

***స్త్రీ సాంగత్యమున అపవిత్రత అంటే?***

యెజెబేలు అనే స్త్రీ తప్పుడు బోధలకు గుర్తు. దీనర్థం ఏమిటంటే దేవుని వాక్యంనకు విరోధంగా బోధించబడే బోధల ద్వారా ఆత్మీయంగా దిగజారిపోకూడదు. 64వ సం॥లోనే క్రీస్తు బోధకు విరోధమైన బోధ ఆనాటి క్రైస్తవుల మధ్యకు **ప్రవేశించినదాని బైబిల్ చెపుతుంది. గమనించండి.**

**గలతి 1: 6-9. క్రీస్తుకృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్తకాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలువరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్తకాక, మరియొక సువార్తకమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక. మేమిదివరకు చెప్పిన ప్రకారము మిప్పుడు మరల చెప్పుచున్నాము. మీకు అంగీకరించిన సువార్తగాక, మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడగునుగాక!**

**2కొరింధి 11:2-4. దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా, పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మీమ్మును ప్రధానము చేసితినిగాని, సర్పము తన కుయిక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులను చెరపబడె క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను. ఏలయనగా వచ్చినవాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసుని ప్రకటించినను, లేక మీరు పొందని మరియొక ఆత్మను మీకు పొందినను, మీరు అంగీకరింపని మరియొక సువార్త, మీరు అంగీకరించినను మీకు వానిని గూర్చి సహించుట యుక్తమే.**

**× తిమో: 1:3. నేను మాసిదోనియా వెళ్లుచుండగా, సత్యమునకు భిన్నమైన బోధచేయవద్దనియు, కల్పనా కథలును, వితములేని వంశావళులును, విశ్వాస సంబంధమైన దేవుని ఏర్పాటుతోకాక వివాదములతోనే సంబంధము కలిగియున్నవి. . .**

అసలు సువార్త

అపో॥ కా॥ 4:12. మరి ఎవని వలన రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రిందమనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము అనెను.

1కొరింధి 3:11. వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు ఈ పునాది యేసుక్రీస్తే.

***దేవుని ఆజ్ఞ***

**ద్వితీయో 4:2. మీ దేవుడైన యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను మీకాజ్ఞాపించుచున్నాను. వాటిని గైకొనుటయందు నేను మీకాజ్ఞాపించిన మాటతో దేనిని కలువకూడదు. దానిలోనుండి దేనిని తీసివేయకూడదు.**

**ద్వితీయో 12:32. నేను మీకాజ్ఞాపించుచున్న ప్రతి మాటను అనుసరించి చేయవలెను. దానిలో నీవు ఏమియు కలుపకూడదు. దానిలో నుండి ఏమియు తీసివేయకూడదు.**

దేవుని ఆజ్ఞను దిక్కరించి, దేవునికి విరోధమైన జ్ఞానాన్ని అభ్యసిస్తూ విశ్వాసం నుండి క్రైస్తవులను తప్పిస్తూ దేవుని నియమాలను మారుస్తూ తప్పుడు బోధలు చేసేవారిని అపవాది తయారుచేసి లోకంలోనికి

పంపించాడు.

**1 యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**2కొరింథి 11:13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తులుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగా పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యంకాదు. సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును, నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు, ప్రకృతి సంబంధమైనదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**యోహాను 16:2. వారు మిమ్మును సమాజమందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకోను కాలమువచ్చుచున్నది.**

పైన వివరించబడిన బోధలు తప్పుడు బోధలు. ఇవి యెజబేలుకు గుర్తుగా ఉన్నది. తప్పుడు బోధలను అనుసరించువాడు యెజబేలు అనే స్త్రీతో వ్యభిచరించినవాడు అని అర్థం. స్త్రీ సాంగత్యం అంటే తప్పుడు బోధలను (యెజబేలును) తమలో ఉండనిచ్చి, వాటిని అనుసరించి నడవడం, వీరికి దేవునిరాజ్య యోగ్యత లేదు.

**సూర్యుని ధరించిన స్త్రీ**

ఇశ్రాయేలీయులకు గుర్తు. వీరికి ధర్మశాస్త్రాన్ని మోషే ద్వారా ఇచ్చిన దేవుడు యేసుక్రీస్తు ద్వారా ధర్మశాస్త్రాన్ని నెరవేర్చాడు. ధర్మశాస్త్రం ద్వారా పాపమంటే ఏమిటో తెలిసింది. క్రొత్త నిబంధనతో ధర్మశాస్త్ర నెరవేర్పు జరిగినది.

రోమా 8:2. క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయ జాలకపోయెనో దానిని దేవుడు చేసెను.

అయితే యూధులు యేసుని తృణీకరించి, ధర్మశాస్త్రాన్నే నేటికీ నమ్ముతున్నారు.

గలతీ 3:10. ధర్మశాస్త్ర సంభందులు శాపమునకు లోనైయున్నారు.

గలతీ 3:11. ధర్మశాస్త్రము చేత ఎవడును దేవునియెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే ఏలయనగా విశ్వాసమూలముగా జీవించును.

గలతీ 2:15, 16. మనము జన్మము వలన యూదులమేగాని అన్యజనులలో చేరిన పాపులము కాము. మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసములననేగాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలమునగాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచి యున్నాము. ఈ శాస్త్రసంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడుగదా.

అపో॥ కా॥ 10:43. ఆయన యందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను.

యూదుడని లేదు, గ్రీసుదేశస్తుడని లేదు. స్త్రీ అనీ లేదు, పురుషుడు అనీ లేదు. ఇప్పుడు రక్షణ పొందాలంటే యేసుక్రీస్తు ద్వారానే పొందాలి అనేది దేవుని ఆజ్ఞ. ఇంకా ధర్మశాస్త్రంను అనుసరించి నడుస్తున్న ఇశ్రాయేలీయులను చూచి, ధర్మశాస్త్రాన్ని అనుసరించి నడవడం ఆత్మీయవ్యభిచారము (రోమాయులకు వ్రాసిన పత్రిక చదవండి).

**వేశ్య – తప్పుడు మతములు**

మతం అనేది దేవుడ్ని వెదకటం అనే అర్థమును ఇస్తుంది. క్రైస్తవ్యంలో దేవుడే మానవులను వెదుకుతూ ఈ లోకానికి వచ్చాడు.

**లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించటానికి మనుష్యకుమారుడు ఈ లోకమునకు వచ్చెను.**

**యేసుక్రీస్తు మతాన్ని స్థాపించటానికి రాలేదు. ఇంకా మతబోధకులను** గద్దించాడు. గమనించండి.

మత్తయి 23:15. అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును, భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతని మీ కంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు. ప్రపంచంలో అనేక మతాలు ఉన్నాయి. మతం ఒక మత్తుమందులాంటిది. మతం యొక్క మూఢత్వంతో ఈనాడు సమాజంలో మారణ హోమాలు జరుగుతున్నాయి. భక్తిముసుగులో ఒకరినొకరు చంపుకుంటున్నారు. దేవుడు పవిత్రయుద్ధాలు చేసి చంపమంటున్నాడని కొంతమంది స్వార్థపరులు ఒకే తండ్రియైన దేవుడ్ని బట్టి ఒకటిగా ఉండవలసిన అన్నదమ్ములు కులాల కుమ్ములాటతో, మతాలపేరున సమాజంలో కార్చిచ్చు రేపి దేవునికి కన్నీరును మిగిలిస్తున్నారేగాని, దేవుని సంతోషపర్చలేకపోతున్నారు. దేవుడు చంపమనడు. చంపమనేది దెయ్యం. దెయ్యం యొక్క వికృతరూపాన్ని ఎరుగక అమాయకుడైన మానవుడు మతం పేరున ఎంత మారణహోమం సృష్టిస్తున్నాడు!!! దేవుని మాటను ఆలోచించడం లేదు. యేసుక్రీస్తు లోకంలో శాంతి సమాధానాలను స్థాపించటానికి వచ్చాడు.

మత్తయి 5:39, 40. నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడా త్రిప్పుము. ఎవడైన నీమీద వ్యాజ్యమువేసి నీ అంగీ తీసికొనగోరిన యెడల వానికి నీపై వస్త్రము కూడా ఇచ్చివేయుము.

మతంలో రక్షణలేదు, యేసుక్రీస్తు నామమున రక్షణ ఉన్నది.

అపో॥ కా॥ 4:12. మరి ఎవని వలనన రక్షణ కలుగదు. ఈ నామమునే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను.

యేసుక్రీస్తు ద్వారా రక్షణను ఆహ్వానించడం జ్ఞానయుక్తమైన తీర్మానం. దీనికి మించినది వేశ్యతో వ్యభిచరించడం అనే అర్థమును ఇచ్చుచున్నది.

## స్త్రీ సాంగత్యం ఎరుగనివారు

బాల్యదినముల నుండే దేవుని క్రమశిక్షణలో ఎదిగినవారు, దేవునికోసం బ్రతికినవారు. అంతేగాని వివాహవ్యవస్థ ద్వారా స్త్రీలతో సంబంధం కలిగినవారు అని ఇక్కడ అర్థంకాదు. వీరు తప్పుడు బోధలతో చెదిరిపోనివారు, తప్పుడు మతాలకు లోబడనివారు – వారికి కలిగిన నిరీక్షణను తుదమట్టుకు పట్టుకున్నవారు పెళ్ళిళ్ళు చేసుకోకుండా, పిల్లల్ని కనకుండా ఉంటే వచ్చేది కాదు పరిశుద్ధత అనేది. యేసుక్రీస్తు మరణ పునరుత్థానముల వలన దేవుడే ఇచ్చేవరం.

రోమా 4:25. ఆయన మన అపరాధముల నిమిత్తము, అప్పగింపబడి మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.

యెషయా 4:3. సీయోనులో శేషించిన వానికి యెరూషలేములో నిలువబడినవానికి, అనగా జీవము పొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు.

యెషయా 62:12. పరిశుద్ధ ప్రజలనియు, యెహోవా విమోచించిన వారనియు వారికి పేరు పెట్టును. యరూషలేము, ఆశింపతగినదానవనియు విసర్జింపబడని పట్టణమనియు నీకు పేరు కలుగును.

ద్వితీయో 7:6. నీవు నీదేవుడైన యెహోవాకు ప్రతిష్టి ఆ జనము, నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనములకంటె నిన్ను ఎక్కువగా ఎంచి నిన్ను తనకు స్వకీయజనముగా ఏర్పరచుకొనెను.

1 పేతురు 2:9. అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన ఆ వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయునిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తైన ప్రజలునైయున్నారు.

***దేవుని జనాంగం కావాలంటే అర్హతలు***

**నిర్గమ 19:5: కాగా మీరు నామాట శ్రద్ధగా విని నా నిబంధనను అనుసరించి నడిచిన యెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు.**

**సామెతలు 3:6. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును.**

**యోబు 22:21–23. ఆయనతో సహవాసము చేసినయెడల నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును. ఆయన నోటి ఉపదేశమును అవలంభించుము. ఆయన మాటలను నీ హృదయములో ఉంచుకొనుము. సర్వశక్తుని వైపు నీవు తిరిగిన యెడల నీ గుడారములో నుండి దుర్మార్గమును దూరముగా తొలగించిన యెడల నీవు అభివృద్ధి పొందెదవు.**

పరిశుద్ధదేవుని సన్నిధిలో ప్రకటన 14వ అధ్యాయంలో ఉండే గుంపులో ఉండాలంటే పైన వ్రాయబడిన అర్హతలు కావాలేగానీ అక్షరార్థంగా వివాహాలు నిషేదించమనికాదు. వివాహం దేవుడే ఏర్పాటుచేసిన అనుబంధం. ఇది దేవుడు అసహ్యించుకునే క్రియకాదు. ఇంకా భార్యని విడిచిపెట్టటానికి దేవుడు అనుమతి ఇవ్వడం లేదు. అంటే దేవుని వాక్యం చెప్పే అర్థం ఇదికాదని అర్థం అవుతుంది.

**మలాకీ 2:14. అది ఎందుకని మీరడుగగా, యౌవనకాలమందు నీవు పెండ్లిచేసికొని అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను. అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా! నీ పెండ్లి భార్య గదా!**

**మలాకీ 2:16. భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మరియు ఒకడు తన వస్త్రములను బలాత్కారముతో నింపుట నాకసహ్యమని సైన్యములకధిపతియగు యెహోవా, సెలవిచ్చుచున్నాడు. కాబట్టి మీ మనస్సులను కాచుకొనుడి, విశ్వాస ఘాతకులు కాకుడి.**

**1 కొరింథి 7:10. మరియు పెండ్లియైన వారికి నేను కాదు ప్రభువే** ఆజ్ఞాపించునదేమనగా భార్య భర్తను ఎడబాయకూడదు.

**మత్తయి 19:6. కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు. గనుక దేవుడు జతపరచిన వారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను.**

దేవునితత్వం పై విధముగా ఉంటే వివాహాలు నిషేదించే అధికారం ఈ బోధకులకు ఎవరిచ్చారో . . .???

## వీరు పాడే క్రొత్తపాట

**ప్రకటన 5వ అధ్యాయంలో పరిశుద్ధులు పాడిన కీర్తన ఉన్నది.**

**ప్రకటన 5:9. ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆ యా భాషలు మాట్లాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాటపాడుదురు.**

క్రొత్త కీర్తన అంటే భూమిమీద పాడనిది అని అర్థం కాదు. దావీదు క్రొత్త కీర్తన అని మాట్లాడుతున్నాడు.బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. ఉదా॥బాప్తీస్మమిచ్చు యోహాను యేసు క్రీస్తును చూపించి "ఇదిగో లోక పాపములు మోసుకొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని పోల్చి చెప్పాడు. అలాగని యేసుక్రీస్తు నిజంగా గొర్రెపిల్ల అని అనుకోవాలా?సాతానును ఘటసర్పం గా బైబిల్ పోల్చడం జరిగినది. అలాగని సాతాను నిజంగా ఘట సర్పం కాదు, అలాంటి కుత్సితమైన లక్షణాలు కలిగిన వాడు అని అర్థం. దీనిని మనం ఖచ్చితంగా అర్థం చేసుకోవాలి.

ఉదా॥ ఒక దొంగ మార్పుపొంది ఒక రోజు నీతి మాటలు మాట్లాడుతున్నాడంటే చుట్టుప్రక్కలనున్న వారు ఏమంటారు? "వీడు దొంగ, దొంగతనాలు చేసి బ్రతికిన వాడు ఇప్పుడు క్రొత్తగా నీతులు చెపుతున్నాడేమిటి?" అని అంటారు. అలాగే ఒక వేశ్య హటాత్తుగా మారి వ్యభిచారము చేయకూడదని మాట్లాడుతుంటే చుట్టుప్రక్కల నున్నవారు, ఆవిడ గురించి తెలిచిన వారు ఏమంటారు? " ఏమిటి ఈవిడ నిన్నటి వరకు వ్యభిచారము చేసి ఈరోజు క్రొత్తగా నీతులు మాట్లాడుతుంది"

అని అంటారు కదా. అలాగే ప్రకటన గ్రంథములో దేవుడు చెపుతున్న క్రొత్త కీర్తన అలంకార రూపములో వ్రాయబడినదని అర్థం చేసుకోవాలి. అంటే పాపము నుండి క్రొత్తగా మార్పుపొంది మనస్పూర్తిగా దేవుని స్తుతిస్తూ పాడే కీర్తనలు అని అర్థం చేసుకోవాలి. అంతేగానీ రోజుకో క్రొత్తపాట క్రొత్తగా వ్రాసి పాడమని కాదు.

కీర్తన 40:3. తనకు స్తోత్రరూపమగు క్రొత్త గీతమును మన దేవుడు నా నోటనుంచెను. అనేకులు దాన్ని చూచి భయభక్తులు గలిగి యెహోవాయందు నమ్మికయుంచెదరు.

**కీర్తన 96:1. యెహోవా మీద క్రొత్త కీర్తనపాడుడి.**

**సర్వ భూజనులారా, యెహోవా మీద పాడుడి.**

ప్రకటన 5:9. ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దానిముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను, ఆ యా భాషలు మాట్లాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గాను, చేసితివి. గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు.

### *నరుడు పవిత్రుడు ఎలా కాగలడు?*

1పేతురు 1:18, 19. పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారము వంటి క్షయ వస్తువుల చేత మీకు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా . . . . . . . . .

ఎఫెసి 1:7. దేవుని కృపా మహ దైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.

**రోమా 3:24. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి మోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులమని తీర్చబడుచున్నారు.**

రక్షణ దేవుని కృపద్వారా అనుగ్రహించబడుతుంది. యేసుక్రీస్తు రక్తం ద్వారా పాపక్షమాపణ కలుగుతుంది. పాపియైన మానవుడు పరిశుద్ధుడుగా మార్చబడతాడు. గొర్రెపిల్ల (యేసుక్రీస్తు) సన్నిధానంలో క్రొత్తకీర్తన పాడతాడు, పరిశుద్ధడుగా మార్చబడతాడు. బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. మనుష్యుడు కాదు.

ప్రథమ ఫలము

**ప్రకటన 14:4. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీసాంగత్యము ఎరుగని వారనైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును, గొఱ్ఱెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు.**

వీరు మనుషులలో నుండి విమోచించబడినవారు. వీరు ప్రకటన 7:4-8లోని వారుకారు. ఎందుకంటే ఇక్కడ అందరూ ఇశ్రాయేలీయులే అని వ్రాయబడి యున్నది. క్రీస్తు శరీరధారిగా రాకమునుపు ఇశ్రాయేలు జాతి దేవునిపంటకోతలో మొదటిభాగము.

**యిర్మీయా 2:3. అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను అతని లయ పరచువారందరు శిక్షకు పాత్రులైరి. వారికి కీడు సంభవించును. ఇదే యెహోవా వాక్కు. క్రీస్తు శరీరధారిగా వచ్చిన తర్వాత ఆత్మీయంగా జన్మించిన క్రైస్తవులు (ప్రథమ ఫలము) తొలిపంటగా ఉన్నారు. (ప్రథమఫలం) తొలిపంట అంటే రెండోది కూడా ఉంటుంది. గమనించండి.**

**యాకోబు 1:18. ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్పము ప్రకారము కనెను.**